# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 4, ఫిబ్రవరి 2024

16 పేజీలు



## కొండగట్టు అంజన్న సేవలో మాజీ మంత్రి మల్లారెడ్డి



16లో...

# పుట్టగొడుగుల్లా చిట్‌ఫండ్‌లు

- విస్తరిస్తున్న వ్యాపారం
- రిజిస్టర్డ్ కంపెనీల పేరుతో దందా
- లెక్కకు మించి చిట్స్ నిర్వహణ
- చోద్యం చూస్తున్న యంత్రాంగం



**కరీంనగర్‌బ్యూరో, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లాలో చిట్‌ఫండ్ కంపెనీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. రిజిస్టర్డ్ కంపెనీల పేరు చెప్పి దందా చేస్తున్నాయి. మంచి జీతం, కమిషన్ పేరుతో నిరుద్యోగులను ఏజెంట్లుగా చేర్చుకొని, వారికి టార్గెట్లు ఇచ్చి దందా సాగిస్తున్నాయి. చిట్స్ డబ్బుల వసూలు కోసం ఒత్తిడి తెచ్చే యజమాన్యాలు... చిట్టీ తీసుకున్న వ్యక్తికి డబ్బులు చెల్లించే విషయంలో మాత్రం చుక్కలు చూపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించ చిట్స్ గ్రూపులకు నడుపుతున్న అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. జిల్లాలో చిట్‌ఫండ్ దందా జోరుగా సాగుతోంది. ఇటీవలి కాలంలో చిట్‌ఫండ్ సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి.





# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- ప్రత్యేక అధికారుల పాలనలో ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలి
- రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క)
- 7 నుంచి 15 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణ
- రాబోయే వేసవి కాలంలో మంచి నీటి ఇబ్బందులు రాకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు
- ప్రత్యేక అధికారులతో గ్రామ పంచాయతీల పాలన అంశంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి

2 లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రత్యేక అధికారుల పాలనలో మన గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, రాబోయే వేసవి కాలంలో ఎట్టి పరిస్థితుల్లో త్రాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్నారు.

## టెర్రరిస్టులకు, కాంగ్రెస్ నేతలకు తేడా ఏముంది?

- దేశాన్ని విభజించాలంటూ కాంగ్రెస్ ఎంపీ సురేష్ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గం
- ఎంపీ బండి సంజయ్ కుమార్



2లో...

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** భారతదేశాన్ని విభజించాలంటూ కాంగ్రెస్ ఎంపీ డీకే సురేష్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలకు, టెర్రరిస్టులకు తేడా ఏముందని ప్రశ్నించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి



2లో...

- బ్రహ్మోత్సవాలు విజయవంతానికి అందరూ సహకరించాలి
- పట్టణంలో ప్రతి ఇంటికి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఆహ్వానం అందాలి
- రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా ఏర్పాట్లు జరగాలి
- ట్రాఫిక్, శాంతిభద్రతలు, సానిటేషన్, మంచినీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలి
- దాతలు ఇచ్చిన ప్రతి రూపాయికి లెక్కలు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, ప్రభాతవార్త:** శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశించారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజి తురువాయి..

శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక అధికారులచే గ్రామ పంచాయతీ పాలన నిర్వహణపై పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌లు పదవీకాలం ముగిసినందున మళ్లీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారులను నియమించాలని మంత్రి అన్నారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామంపై సంపూర్ణ బాధ్యత, హక్కులు ఉంటాయని,ప్రత్యేక అధికారులు నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించుకొని, గ్రామ పంచాయతీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని,ప్రతి గ్రామా పంచాయతిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా కృషిచేయాలని మంత్రి సూచించారు. ఫిబ్రవరీ 7 నుండి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని,ప్రజలను,యువతను మహిళలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను అద్దంలా తయారు చేయాలని,ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లో భాగంగా గ్రామాల్లో మద్యం,గంజాయి వంటి మత్తు పదార్థాలను అలవాటు పడితే వచ్చే నష్టాలపై అవగాహన సైతం కల్పించాలని,ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చివరి రోజున గ్రామసభ నిర్వహించాలని పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించాలని మంత్రి సూచించారు.ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు,రోడ్లు శుభ్రం చేయాలని,పిచ్చి మొక్కలను తొలగించాలని,ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని,గ్రామంలో ప్లాస్టిక్ నిషేదంపై ప్రలందరిని బాగస్వామి చేస్తూ అవగాహన కల్పించాలని,ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలని మంత్రి అన్నారు.మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ చర్యలు తీసుకుంటున్నామని,అదే సమయంలో భక్తులు సైతం జాతరకు ప్లాస్టిక్ తీసుకురాకుండా అవగాహన కల్పించాలని,రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో నిర్వహించే జాతరలో సైతం ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అదికారులను సూచించారు.రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అధికారులు త్రాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని,మిషన్ భగీరథ కార్యక్రమం క్రింద ప్రతి గ్రామానికి త్రాగునీరు బల్క్ సరఫరా జరుగుతుందని,గ్రామంలో అంతర్గత సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీకే అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,త్రాగునీటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కోటి రూపాయలు నిధులు కేటాయించిందని మంత్రి అన్నారు.రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో నూతన పంచాయతీరాజ్ చట్టం,గ్రామ పంచాయతీ విధి నిర్వహణ,విధానాలు వంటి అంశాలపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లు సూచించారు.రాబోయే వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామంలో త్రాగునీటి కనెక్షన్లపై సర్వే నిర్వహించి,ఇంకా నల్లా కనెక్షన్ లేని ఇండ్లు గుర్తించాలని అన్నారు.త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఆర్థిక సంఘం నిదులను వినియోగించుకునే అవకాశం ఉందని,అవసరమైన చోట నీటి లీకేజి మరమ్మత్తు పనులు,నీటి సరఫరా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.వీడియో సమావేశం అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని అన్నారు.ఈనెల 7 నుండి 14 వరకు అన్ని గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని,15న గ్రామ పంచాయతీ స్థాయిలో చివరి కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.అలాగే ప్రతి ఇంటిలో క్లోరినేషన్ మాత్రలను పంపిణీ చేయాలని సూచించారు.గ్రామ పంచాయతీలలో చేపడుతున్న కార్యక్రమాలను సంబంధించిన వివరాలను ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి ఇంట్లో భవనాలలో ఇంకుడు గుంతలను నిర్మించుకునే విధంగా చూడాలని తెలిపారు.గ్రామాల్లో శానిటేషన్,క్లోరినేషన్,పన్ను వసూళ్లు,చెత్త సేకరణ,వంటి కార్యక్రమాలను రోజువారీ నిర్వహణ చేపట్టాలని అన్నారు.తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని,అవసరమైన పక్షంలో వ్యవసాయ బోర్ బావులను అద్దెపై తీసుకొనుటకు ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు.ఇంటింటి చెత్త సేకరణకు మహిళా సంఘాలను భాగస్వాములు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్,జెడ్పి సిఈవో రఘువరన్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్,జిల్లా విద్యాశాఖ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి,ఎపిడి సుధీర్,వివిధ శాఖల అధికారులు,డివిజనల్ పంచాయతీ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..

శనివారం ఉదయం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫిబ్రవరి 14 నుండి 21 వరకు జరిగే శ్రీ లక్ష్మీ, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామివారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, నిర్వాహకులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కరీంనగర్ మార్కెట్ రోడ్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో నిర్వహించనున్న స్వామివారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా అత్యంత పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ఇంటికి బ్రహ్మోత్సవాల వేడుకల ఆహ్వానం పత్రిక అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలకు తావు లేకుండా సజావుగా బ్రహ్మోత్సవాలు జరగాలన్నారు. జాతర కొరకు తాను 5 లక్షల విరాళం అందించానని, తనలాగే శ్రీవారి జాతర కొరకు భక్తులు సమర్పించే విరాళాలు, కానుకలకు సంబంధించిన పూర్తి వివరాలను, బ్రహ్మోత్సవాలకు జరిగే ఖర్చు వివరాలను కచ్చితంగా, పకడ్బందీగా రికార్డులలో నమోదు చేయాలన ఆదేశించారు. బ్రహ్మోత్సవాలలో ఆయా శాఖల అధికారులు వారి ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలను ముందుగానే సమీక్షించుకోవాలని, స్వామివారి సేవకు వచ్చే వారికి ఏకరూప దుస్తులు, ఐడి కార్డులను ఇవ్వడంతో పాటు, ఖచ్చితమైన టైం, స్థలం ప్రకారం వారికి విధులను కేటాయించాలని తెలిపారు. 14వ తేదీ అధ్యయనోత్సవం నుండి 21 నాటి శోభాయాత్ర వరకు ఎక్కడా ఎటువంటి అవాంతరాలు తలెత్తకూడదని, సానిటేషన్ ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ శాఖ ద్వారా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి వన్ టౌన్, బస్ స్టాండ్ మీదుగా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి తిరిగి దేవస్థానానికి వరకు దాదాపు కిలో మీటర్ దూరం వరకు నిర్వహించే శోభాయాత్రలో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, సానిటేషన్, తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. మంత్రి అంతకుముందు మార్కెట్ రోడ్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ.5లక్షలను విరాళంగా అందించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. గతంలో నిర్వహించిన కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని ఇప్పుడు నిర్వహించనున్న కార్యక్రమాలు ప్రణాళికను రూపొందించాలని, దేవాదాయ శాఖ ద్వారా బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రతి రికార్డులను నిర్వహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అదే విధంగా సంబంధిత శాఖలు వారికి కేటాయించిన విధులను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్ కుమార్, డిఎఫ్ఓ బాలామణి, ఆర్డిఓ మహేశ్వర్, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, ఎలిక్ట్రిసిటీ ఎస్.ఈ.గంగాధర్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, టౌన్ ఎసిపి నరేందర్, జిలాన పశు వైద్య, పర్సనల్ వర్ధక శాఖ అధికారి డాక్టర్ నరేందర్, వ్యవస్థాపక ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా చిట్‌ఫండ్‌లు!

మొదటి పేజీ తరువాయి

ఇలాంటి పరిస్థితుల్లో చిట్‌ఫండ్ నిర్వాహకుల నుంచి ప్రజలు మోసపోకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చిట్‌ఫండ్ యాక్ట్–1982ను తీసుకువచ్చింది. అయితే ఎక్కడా ఈ చట్టం అమలు కావడం లేదు. చిట్‌ఫండ్ నిర్వాహకులు ఇష్టారితిన వ్యవహరిస్తున్నారు. చిట్స్‌లో సభ్యులుగా చేరిన వారిని మోసాలకు గురిచేస్తూనే ఉన్నారు. ఇప్పటికే అనుమతి లేని చిట్స్, ఫైనాన్స్‌ల నిర్వాహకులు మోసం చేయడంతో నిండా మునిగిన వేలాది మంది ప్రజలు, ఇప్పుడు అనుమతి పేరుతో వెలుస్తున్న చిట్‌ఫండ్ సంస్థల ద్వారా కూడా మోసపోతున్నారు.

### నిబందనలు హుష్‌కాకి....

చిట్‌ఫండ్ దందాలో నిబంధనలేవీ చెల్లుబాటు కావడం లేదు. నిర్వాహకులు చెప్పిందే చట్టం అవుతోంది. నిరుద్యోగులకు మంచి కమీషన్ ఇస్తామన్న ఆశ చూపి చిట్‌ఫండ్ యాజమాన్యాలు వారిని ఏజెంట్లుగా, సూపర్‌వైజర్లుగా, మేనేజర్లుగా నియమించుకుంటున్నారు. మంచి జీతం, మంచి కమీషన్ వస్తుండడంతో చాలా మంది నిరుద్యోగులు ఆయా సంస్థల్లో చేరుతున్నారు. వేతనం, కమీషన్‌కు తగ్గట్లుగా పనిచేయాల్సి ఉండడంతో సభ్యులను చేర్పించే విషయంలో వాళ్లంతా తమకు తెలిసినవారు.

### పరిమితికి మించి చిట్స్ నిర్వహణ...

చిట్టీల నిర్వాహణకు సంబంధించి చిట్‌ఫండ్ యాక్ట్–1982 ప్రకారం పలు నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అయితే యాజమాన్యాలు ఏవీ కూడా వాటిని అమలు చేయడం లేదు. చిట్ బజినెస్ ఎంత చేయాలన్న దానికి సంబంధిచి సీలింగ్ ఉంటుంది. ఉదాహరణకు క్యాపిటల్ అమౌట్ రూ.కోటి ఉంటే, చిట్ ఫండ్ వాప్యారం రూ.10 కోట్ల వరకు చేసుకునే అవకాశం ఉంటుంది. ఎక్కువ మొత్తంలో వ్యాపారం చేసి దివాలా తీస్తే... అందులో సభ్యులుగా ఉన్నవారందరు నష్టపోవాల్సి వస్తుందని ఈ సీలింగ్ పెట్టారు. కానీ చాలా వరకు చిట్‌ఫండ్ యాజమాన్యాలు ఆ నిబంధనలేవీ పాటించడం లేదు. **చిట్ తీసుకున్నప్పుడే ఎన్ని ఇబ్బందులో....** చిట్‌ఫండ్‌లో సభ్యుడిగా చేరిన వ్యక్తి నెలనెలా సక్రమంగా చిట్‌డబ్బులు చెల్లిస్తూ తనకు అవసరం ఉందని చిట్ తీసుకోవాలనుకున్నప్పుడు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చిట్ తీసుకున్న తయారువాత ప్రభుత్వం ఉద్యోగుల ష్యూరిటీ కావాలంటూ మెలిక పెడుతారు. ఉద్యోగి ష్యూరిటీ ఇచ్చినా కూడా సకాలంలో డబ్బులు చెల్లించడం లేదు. రేపుమాపు అంటూ తిప్పుకుంటున్నారు.

### పట్టించుకోని యంత్రాంగం....

పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్న చిట్‌ఫండ్ కంపెనీలకు ఎలాంటి అనుమతులు ఉన్నాయి. వాటికి ఉన్న పరిమితి ఎంత, ఎంతమేర వ్యాపారం సాగిస్తున్నాయి అన్న విషయాలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించడం లేదు. దీంతో తమను అడగేవారు లేరనే ధీమాతో చిట్‌ఫండ్ నిర్వాహకులు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు చిట్‌ఫండ్‌ద సంస్థలు సాగిస్తున్న వ్యాపారాల విషయంలో తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నా... ఆ దాఖలాలు కనిపించడం లేదు. చిట్‌ఫండ్స్‌లో జరుగుతున్న మోసాలు, సీలింగ్‌ను దాటి నడుపుతున్న వ్యాపారాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

### టెర్రరిస్టులకు, కాంగ్రెస్ నేతలకు

# తేడా ఏముంది?

మొదటి పేజి తురువాయి..



శనివారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కాశ్మీర్‌ను ప్రత్యేక దేశం కావాలని టెర్రరిస్టులు, పంజాబ్‌ను ఖలిస్తాన్ దేశంగా ప్రకటించాలని ఉగ్రవాదులు చెబుతున్నారని, ఇయాళ కాంగ్రెస్ ఎంపీ సురేష్ భారత్‌ను దక్షిణ దేశంగా, ఉత్తర దేశంగా విభజించాలని అంటున్నడని, మరి వాళ్లకు, వీళ్లకు తేడా ఏమిటని అన్నారు. గతంలో రాహుల్ గాంధీ సైతం భారతీయుడిగా చెప్పుకునేందుకు సిగ్గు పడుతున్నానని దేశాన్ని కించపర్చారన్నారు. ఆయన బావ రాబర్ట్ వాద్రా సైతం భారత్ దుర్బల దేశమని భారతీయులను కించపర్చారని మండిపడ్డారు. భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడతే నేతలపై దేశ ద్రోహ కేసు పెట్టాలని కోరారు. భారత్‌ను ముక్కలు చేయాలని కోరడం ముమ్మాటికీ దేశ ద్రోహమేనని, ప్రజలంతా వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఐఎన్డీఐఏ కూటమి చీలికలు పేలికలైందని, బీహార్ సీఎం నితీష్ కుమాట్ ఆ కూటమి నుండి బయటకు రావడంతోపాటు, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కాంగ్రెస్‌పై చేసిన విమర్శలే ఇందుకు నిదర్శనమన్నారు. రాబోయే ఎన్నికల్లో మోడీకి పోటీగా నిలబడటం పక్కనపెడితే, 40 ఎంపీ సీట్లు కూడా సాధించడం కాంగ్రెస్‌కు సాధ్యం కాదని మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. అద్వానీకి భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బండి సంజయ్ బీజేపీ కార్యకర్తగా ఉన్నందుకు గర్వపడుతున్నామని, తమకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు. బీజేపీ నేతలకు పద్మసహా ఉన్నత అవార్డులను ప్రదానం చేస్తున్నారనే ప్రచారాన్ని ఖండించారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పద్మ అవార్డులను ఇచ్చిన ఘనత బీజేపీదేనన్నారు. గతంలో పైరవీలు చేసుకునే వారికే అవార్డులు వచ్చేవని, మోడీ హయాంలో పైరవీలు, అవినీతికి తావులేకుండా నిష్ణాతులైన వారికే అవార్డులు వరిస్తున్నాయని, ఎంతోమంది పేదలకు అవార్డులు దక్కడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తోందంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై స్పందిస్తూ అయోధ్యలో రామాలయాన్ని నిర్మించింది తామేనని, ఏం చేసుకుంటారో చేస్కోంది, అయోధ్యలో రామమందిరం స్థానంలో బాబ్రీమసీదును నిర్మిస్తామని చెప్పే దమ్ము కాంగ్రెస్ నేతలకు ఉందా అని ప్రశ్నించారు.

# 5 నుంచి ఈవిఎంల మొదటి దశ తనిఖీ

**- 8న తుది ఓటరు జాబితా ప్రచురణ - సరైన ఓటరు జాబితా తయారీకి సహకరించాలి**
**- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త : ఐదవ తేది నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం)ల మొదటి స్థాయి తనిఖీ చేపట్టనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితా తయారీ, సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని సర్దాపూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ యార్డ్‌లోని గోదాంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం)ల మొదటి స్థాయి తనిఖీపై వివిద రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ నెల 5వ తేది నుంచి ఈవిఎంల మొదటి స్థాయి తనిఖీ ప్రారంబం కానుందని కలెక్టర్ తెలిపారు. ఈసిఐఎల్ ఇంజనీర్లు, ఆయా పార్టీల నాయకుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈవిఎంల మొదటి స్థాయి తనిఖీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. జనవరి 1 2024 నాటికి 18 ఏండ్లు నిండి ఓటరుగా నమోదు కానీ వారు ఎవరైనా ఉంటే ఓటరుగా నమోదు చేయించాలన్నారు. సరైన ఓటరు జాబితా తయారీకి ప్రతి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఓటరు జాబితా తయారీ అనేది నిరంతర ప్రక్రియ అని ఎప్పటికప్పుడు దానిని తప్పులు లేకుండ సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్ఎస్ఆర్ 2024 తుది ఓటరు జాబితా ఫిబ్రవరి 8వ తేదిన ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా ఈవిఎం, వివిప్యాట్‌ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సహ ఆర్‌డిఓ కార్యాలయాల్లో ఈవిఎం, వివిప్యాట్‌లపై అవగాహన ప్రదర్శన కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్‌లు పూజారి గౌతమి, ఖీమ్యానాయక్, ఆర్‌డిఓలు ఆనంద కుమార్, మదుసూదన్, సిరిసిల్ల తహసీల్దార్ ఎండి షఫీ హోహియోద్దిన్, వివిద పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# నేరం చేసిన వారికి న్యాయంస్థానంలో కఠినంగా శిక్ష పడినప్పుడే నేరాలు తగ్గు ముఖం





- జిల్లా అదనపు ఎస్పి చంద్రయ్య

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని జిల్లా అదనపు ఎస్పి చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో అదనపు ఎస్పి మాట్లాడుతూ నేరం చేసిన వారికి న్యాయం స్థానంలో కఠినంగా శిక్ష పడినప్పుడు నేరాలు తగ్గుతాయని అన్నారు. పోలీసులు,ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ,న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేయడం జరుగుతుందని అన్నారు. నేర నిరోదన,నేర పరిశోధన అనే అంశాలు విధి నిర్వహణలో అత్యంత కీలకమైనవని ప్రతి కేసులో క్వాలీటి ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని అన్నారు.నేరాలు దర్యాప్తు చేసి సందర్భాల్లో అత్యధునికమైన నూతన టెక్నాలజీ వినియోగంలో శాస్త్ర సాంకేతిక ఆధారలతో పకడ్బందిగా నేరాల్లో దర్యాప్తు చేసి స్యాక్షలను కోర్ట్ నందు ప్రవేశ పెట్టినప్పుడు న్యాయ స్థానాలు నమ్ముతాయని,నిందితుల చట్టం నుండి తప్పించుకోకుండా కఠిన శిక్షలు పడతాయని అన్నారు.అలాంటప్పుడు నేరస్తుల్లో నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయం నేరస్తులకు ఏర్పడుతుందని తెలిపారు. నేరాలు బుజువు అవుతున్నట్లు తెలిపారు.ప్రతి వారం కోర్టు మానిటరింగ్ సిస్టం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అవసరమైన దిశా నిర్ధేశం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉదయ్ రెడ్డి, నాగ్రేందర్ చారి,పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మిప్రసాద్, పిపి శ్రీనివాస్, సందీప్, సతీష్, ఎస్ఐలు కోర్ట్ డ్యూటి అధికారులు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం

- 30వేల నగదు, వెండి ఆభరణాలు చోరీ



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం ఒగులాపూర్ గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో అర్ధరాత్రి దొంగతనం జరిగి, 30వేల రూపాయల నగదు, 40 తులాల కాళ్ల కడాలు, 20 తులాల పట్టగొలుసులు, అర్ధ తులం బంగారం అపహరణకు గురైన సంఘటన శనివారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే... గ్రామానికి చెందిన బత్తుల నరసయ్య కొత్త ఇంటిని నిర్మించుకొని తాళం వేసి, పక్కన ఉన్న ఇంట్లో నిద్ర పోయారు. ఇదే అదునుగా భావించిన గుర్తు తెలియని దుండగులు తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడి బీరువాని పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మరణించిన జగిత్యాల వాసికు ప్రవాసి సంఘం సాటా అండ

- జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత చేతుల మీదుగా ఆర్థిక సాయం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సౌదీ అరేబియాలో అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన జగిత్యాల పట్టణానికి చెందిన రఫీయొద్దిన్ కమాల్ అనే ప్రవాసియుడి కుటుంబానికి సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) అనే ప్రవాసీ సంఘం అండగా నిలిచింది.కమాల్ కూతురు,భార్యల భవిష్యత్తు గూర్చి ఆలోచించిన సాటా మహిళా సభ్యురాళ్లు తమ వంతుగా రూ.1.5 లక్షలు కుటుంబానికి జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా శనివారం అందించారు.పరాయి దేశంలో కూడా తోటి తెలుగు వారికి ఆపన్న హస్తం అందించడానికి సాటా ప్రవాసీ సంఘం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినందించారు.కుల,మత ప్రాంతాలకు అతీతంగా ఎడారి దేశంలోని తెలుగు వారందరి సంక్షేమం,సాంస్కృతిక వికాసం కొరకు తమ సంస్థ వీలయినంతగా పని కృషి చేస్తుందని సాటా ప్రతినిధులు వి.మల్లేషన్,ముజ్జమ్మీల్,రంజీత్,అబ్దుల్ రఫీక్,సైమన్ పీటర్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సహాయం చేసిన వారెవరు కూడా తనకు వ్యక్తిగతంగా తెలియదని కానీ మానవతంగా ముందుకు వచ్చి ఆదుకొన్న సాటా తెలుగు మహిళల సభ్యులందరికీ మృతుని భార్య సుమేరా కృతజ్ఞతలు తెలిపింది.

## బావు ఎల్లయ్యకు కొవ్వొత్తులతో నివాళులు



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం కొలనూర్‌లో యాదవ సంఘం భవనం దగ్గర ఉమ్మడి కరీంనగర్ జిల్లా డైరెక్టర్ జంగం కొమురయ్య ఆధ్వర్యంలో బావు ఎల్లయ్యకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ.... ఇటీవల రోడ్డు ప్రమాదంలో యాదవ సంఘం సీనియర్ నాయకులు బావు ఎల్లయ్య యాదవ్ చనిపోయిన సందర్భంగా కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటూ ఆయన మృతి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండేటి ఐలయ్య యాదవ్, చిన్నాల భూమయ్య యాదవ్, మర్రి మల్లయ్య యాదవ్, చిన్నాల చిన్న పోచమల్లు యాదవ్, మేకల సమ్మయ్య యాదవ్, కొంగరి సమ్మయ్య యాదవ్, జిగురు రాజేందర్ యాదవ్, అమ్ముల మల్లయ్య యాదవ్, సంఘ అన్వేష్ యాదవ్, గంట శ్రీనివాస్, గుండేటి వెంకటేష్, బావు సతీష్ యాదవ్, బావు ప్రవీణ్ యాదవ్, బావు పవన్ యాదవ్, బావు కరుణాకర్ యాదవ్, బావు కార్తీక్ యాదవ్, బావు కౌశిక్ యాదవ్, పోతార్ల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ఏరెడ్డి రాజిరెడ్డి మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి శనివారం పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. మనోహర్ రెడ్డి వెంట మాజీ సర్పంచ్ దుమ్మ అంజయ్య, నాయకులు పోతరాజు నగేష్, కొత్త శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, రాజిరెడ్డి, రాజయ్య, దేవారెడ్డి, మహిపాల్, శ్రీకాంత్ గౌడ్, మహేష్, శ్రీధర్, భగవాన్ తదితరులున్నారు.



## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన తంగళ్ళపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... రోజూ వారిగానే గీత కార్మికుడు సుద్దాల కొండయ్య గౌడ్ కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు జారి కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు కొండయ్యను వెంటనే సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## నేరాలు-దారుణాలు

### మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పొలాస పొలేస్తేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొండల్‌రావు అన్న వేణుగోపాల్‌రావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను కొండగట్టు బృందావన్ రిసార్ట్స్‌లో కలిసి పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట డైరెక్టర్ రంగు రాజయ్య,షేర్ల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపల్లిలో చెట్టుకు ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని కొత్తపల్లిలో అజీమ్ పాషా (18) అనే యువకుడు చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పదవ తరగతిలో ఫెయిల్ అయ్యాడని, ఓపెన్ టెన్త్‌లో కూడా ఫెయిల్ అయినందున దీంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కొత్తపల్లిలో ఇంట్లో నుండి శుక్రవారం రాత్రి బయటకు వెళ్ళాడని తెల్లవారేసరికి చెట్టుకు ఉరి వేసుకుని ఉన్నాడని మృతుని తండ్రి రాజ్ మహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### కేసి కెనాల్‌లో మృతదేహం లభ్యం.. సిఐ



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామ శివారులోని కాకతీయ కెనాల్ కాల్వలో 40సంవత్సరాల వయస్సు గల మృతదేహం దొరికినట్లు హుజురాబాద్ సిఐ బొల్లం రమేష్ తెలిపారు. మృతుని జేబులో దొరికిన ఆధార్ కార్డు ఆధారంగా ఆర్ శశిధర్‌గౌడ్, తండ్రి పేరు నర్సయ్య, కులం గౌడ, వృత్తి డ్రైవర్, విద్యానగర్ కరీంనగర్ టౌన్ అని అడ్రస్ ఉన్నట్లు పోలీపులు తెలిపారు. పోస్టుమార్టం చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ రమేష్ తెలిపారు.

### సౌదీ అరేబియాలో గుండె పోటుతో బండపల్లి వాసి మృతి



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన పోతుగంటి భూమయ్య (47) అనే వ్యక్తి గుండెపోటుతో శుక్రవారం సౌదీ అరేబియా దేశంలోని నజరాన్ ప్రాంతంలో మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం భూమయ్య ఉపాధి నిమిత్తం 10 సంవత్సరాల క్రితం సౌదీ దేశం వెళ్లాడు. ఇటీవల చుట్టిపైన ఇండియాకు తిరిగి వచ్చి జనవరి 26వ తేదీన పది రోజుల క్రితం మళ్లీ సౌదీ దేశం వెళ్లాడు. అక్కడ కంపెనీలో పని లేకపోవడతో బయట పని చేసేందుకు ప్రయత్నాలు చేస్తుండగా, శుక్రవారం మధ్యాహ్నం గుండె పోటు రావడంతో స్నేహితులు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య లక్ష్మి, కుమారుడు మారుతి, కూతురు కల్యాణి ఉన్నారు. గల్ఫ్ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మృతదేహాన్ని ఇండియాకు తెప్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అవినీతికి కేరాఫ్ బీఆర్ఎస్

**6గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం**

**ప్రజలు బీఆర్ఎస్‌కు సరైన**

**గుణపాఠం చెప్పారు : ఎమ్మెల్యే**

**వివేక్ వెంకటస్వామి**

కోరుట్ల, ప్రభాతవార్త

కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ అభివృద్ధి చేయకుండా అవినీతి పాలన కొనసాగించిందని, అవినీతికి కేరాఫ్‌గా బీఆర్ఎస్ పార్టీ నిలిచిపోయిందని చెన్నూర్ ఎమె ్మల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి అన్నారు. పట్టణానికి ఎమె ్మల్యే వివేక్, ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డిలు రాగా వారికి స్థానిక సాయిబాబా ఆలయం వద్ద ఘన స్వాగతం పలికి, జువ్వాడి భవన్ వరకు ద్విచక్రవాహన ర్యాలీ చేపట్టారు. ముందుగా కోరుట్ల నియోజకవర్గంలో గత ఎమె ్మల్యే చేసిన అవినీతిని, జరిగే అవినీతి పనులను ఫిర్యాదు చేసేందుకు మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్‌రావు నెంబర్ 9440152929ను టోల్‌ఫ్రీ నెంబర్‌గా మార్చుతూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ఎక్కడైనా అవినీతి జరిగితే, సమస్యలుంటే ఈ నెంబర్‌కు ఫోన్ చేసి తెలిపితే వారం రోజుల్లో సమస్యలను పరిష్కరించే విధంగా ఫోన్ అందుబాటులో ఉంచారన్నారు. నిరంకుశంగా పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు సరైన బుద్ది చెప్పారన్నారు. బీఆర్ఎస్ పాలించిన 10ఏళ్ల పాలనలో రూ.7లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రం కాకుండా అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఉద్యోగుల, ప్రజల సమస్యలు పట ్టకుండా కేవలం తమ స్వలాభానికి వాడుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడవకముందే అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు లబోదిబోమంటూ 6గ్యారెంటీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారెంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతుందని, బీఆర్ఎస్ నాయకులు అధైర్యపడవద్దని, ప్రజలు కాంగ్రెస్‌పార్టీపై నమ్మకంతో ఉండాలని సూచించారు.



**కాంగ్రెస్ చేసిన అభివృద్ధి తప్పా బీఆర్ఎస్ చేసిందేమి లేదు : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాల్లో 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్దే కళ్లకు కనిపిస్తుందని, బీఆర్ఎస్ పార్టీ ఈ నియోజకవర్గాలకు చేసిందేమి లేదని పట్టభద్రుల ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో నడిపించిన ఏకైక వ్యక్తి మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్‌రావని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డితో సమానంగా కోరుట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, కోరుట్లలో ఎక్కడా లేని విధంగా వెటర్నరీ పశువైద్య కళాశాల ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 6గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన 6గ్యారెంటీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు అవుతున్నాయని, మిగిలిన గ్యారెంటీలు సైతం పూర్తి చేస్తామన్నారు. ప్రగతి భవన్‌లో ఉన్న క ంచెలను తొలగించి, ప్రజాభవన్‌గా మార్చి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేసూ ్త తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం లేకుండా చేస్తామన్నారు. తాము జగిత్యాల, కోరుట్లలో ఓడిపోయినా రాష్ట్రంలో కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కొంత బాద కలిగినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలతో కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం అయిలాపూర్‌కు చెందిన నగునూరి గంగాధర్‌గౌడ్ ఆధ్వర్యంలో వంద మందికిపైగా, పైడిమడుగు నుండి, కోరుట్ల అంబేడ్కర్ నగర్‌ను పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నరి ్సంగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో అవినీతి పాల్పడిన అధికారులు కోరుట్ల నియోజకవర్గం నుండి వెళ్లిపోవాలని హెచ్చరించారు. నియోజక వర్గంలో అవినీతికి తావులేదని, గతంలో అవినీతి బయటకు తీసి వారిని చట్టపరంగా శిక్ష పడేలా చేసా ్తమన్నారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, కౌన్సి లర్లు తిరుమల వసంత, ఆడెపు కమలమధు, ఎంబేరి నాగభూషణం, సంగ మాలతిలింగం, శీలం జయలక్ష్మీ వేణుగోపాల్‌లతో పాటూ పలు వార్డుల కౌని ్సలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**సమస్యలు తీర్చాలంటూ వినతి**

పట్టణంలో పని చేస్తున్న రెండవ ఎఎన్ఎంలు, అంగన్‌వాడీలు, ఆర్పీలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమె ్మల్యే వివేక్, ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప ్తంగా పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంలు, ఎంపీహెచ్‌సీ, పీహెచ్‌సీ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సి ంగ్‌లతో 6వేల సిబ్బందిని ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా భేషరతుగా రెగ్యూలర్ చేయాలని, ఈ సమస్యను ముఖ ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని వినతి చేశారు. అంగన్‌వాడీలకు గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదని, ఉద్యోగ భద్రత, హక్కుల సాధనకు కృషి చేయాలని వినతి చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎఎన్ఎంలు, అంగన్‌వాడీలు, ఆర్పీలు పాల్గొన్నారు.

**కోరుట్ల మండల బీసీసెల్ అధ్యక్షునిగా లింబాద్రి**

కోరుట్ల మండల బీసీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ముకె ్కర లింబాద్రిని బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్ నియమించారు. ఇట్టి నియామకపత్రాన్ని ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డి, ఎమె ్మల్యే వివేక్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇంచార్జీ జువ్వాడి నర్సి ంగరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అ ధ్యక్షుడు సత్యనారాయణ, మండల నాయకులు పాల్గొన్నారు.




## పాలకవర్గనికి ఆత్మీయ వీడ్కోలు సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



సర్పంచుల పదవికాలం ముగియడంతో మండలంలోని వెంకటాపూర్ పాలకవర్గ సభ్యులకు ఎంపీపీ తోట నారాయణ,ప్రత్యేక అధాకారి ఎంఎఓ నాగమణి,కార్యదర్శి నరేష్ వీడ్కోల్ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈమేరకు తాజ మాజీ సర్పంచ్ తోట శారదలింగారెడ్డి, తాజ మాజీ ఉపసర్పంచ్ ముస్తాఫా తాజ మాజీవార్డు మెంబర్‌లకు శాలువలతో సత్కరించి గ్రామాభివృద్ధికి కృషి చేసినందకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవికే విరమణ కాని ప్రజాసేవకు కాదు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



గ్రామ పంచాయతి పాలవర్గం పదవికాలం ముగియడంతో యూసుఫ్‌నగర్ గ్రామ పంచాయతి అవరణలో తాజ మాజీ సర్పంచ్,ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమాన్ని బిజెపి గ్రామశాఖ,సింహ సేన యూత్ నిర్వహించారు.అలాగే ప్రత్యేక అధికారి ఎంఈఓ నరేషంను స్వాగతించి సన్మానించారు. ఈ సందర్భంగా తాజ మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ తుక్కరాం గౌడ్,తాజ మాజీ ఉపసర్పంచ్,వార్డు సభ్యులను శాలువలతో సన్మానించారు.సందర్భంగా మాట్లాడుతూ గుగ్గిళ్ళ తుక్కరాం గౌడ్ పదవికే విరమణ కాని ప్రజాసేవకు కాదన్నారు.ఐదుయేళ్ళ పాలనలో సహకారించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలన్నారు. కార్యదర్శి అనూష,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కర పత్రిక ఆవిష్కరణ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని గుమ్లాపూర్ గ్రామ వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాల సందర్భంగా ఈ నెల 18 నుండి 24 వరకు నిర్వహించే స్వామి వారి కళ్యాణ బ్రహోత్సవాల కర పత్రికను వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కోరుట్ల సిఐ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వెంకటేశ్వర స్వామి అలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



## డైరీని ఆవిష్కరించిన ఎన్‌పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి

మల్యాల, ప్రభాత వార్త:



యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2024 డైరీని శనివారం ఎన్‌పిడిసిఎల్ వరంగల్ సిఎండి వరుణ్ రెడ్డి ఆవిష్కరించారు. యూనియన్ కంపెనీ అధ్యక్షులు గాండ్ల ఆంజనేయులు, కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట రాజు, కార్యదర్శి ప్రసాద్, నాయకులు కోలగాని రమేష్, గంటా శ్రీను, శర్మ, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## దేవి ఐ కేర్ ఉచిత కంటి పరిక్షలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మోహన్‌రావుపేట క్రిసోలైట్ రెయిన్ బో స్కూల్ అధ్వర్యంలో దేవి ఐ కేర్ వైద్యులు మాధవ్ ఉచిత కంటి పరిక్షలు శనివారం నిర్వహించారు.ఈమేరకు చిన్నమెట్‌పల్లి, మోహన్‌రావుపేట, విద్యార్థులకు తల్లిదండ్రులకు గ్రామస్తులకు కంటి పరిక్షలు చేశారు. ఈకార్యక్రమంలో కారస్పడెంట్ బోద్దురి హెరల్డ్,ప్రిన్సిపాల్ సుహాసిని, ఉపాధ్యయులు వంశీ, భీమేష్, నవత, సింధూజ, శిల్పా, రచన, పవిత్ర, దేవి ఐ కేర్ బృందం,విద్యార్థులు, తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎలాంటి రాత పరీక్ష లేకుండా ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

### చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలకు వినతి
### ఎఎన్ఎం సంఘం రాష్ట్ర నాయకురాలు మధురిమ విజ్ఞప్తి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎం,ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు ఉద్యోగులను ఎలాంటి వ్రాత పరీక్ష లేకుండా బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగులు,వర్కర్స్ ,యూనియన్ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర నాయకురాలు గాండ్ల మధురిమ ప్రభుత్వాన్ని కోరారు.గ్రామాలు పట్టణాల్లో ప్రజలు సంక్షేమం కోసం,తల్లిబిడ్డల ఆరోగ్యంతో పాటు అన్ని రకాల వ్యాధుల నిర్మూలనకు కృషి చేస్తున్న రెండవ ఎఎన్ఎం, యూపిహెచ్‌పి,కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 6 వేలమంది ఎఎన్ఎంల



సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలు హామీ ఇచ్చారని మధురిమ తెలిపారు.రెండవ ఎఎన్ఎంలతో పాటు వివిధ రకాల రిక్రూట్మెంట్ అయి గత 17 ఏళ్లుగా రాష్ట్రంలో పనిచేస్తున్న సుమారు 6 వేల మందిని రెగ్యులర్ చేయాలని కోరుతూ చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి,కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావులను శని వారం కోరుట్లలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగులు, వర్కర్స్ యూని యన్ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర నాయ కురాలు గాండ్ల మధురిమ ,రమా, జ్యోతి, సుమలత, బాల మని, రాజేశ్వరి, సౌజన్య, రజిత,మధులతలు కలిసి వినతిపత్రం అంద జేయగా వారు సానుకూలంగా స్పందిం చారని మధురిమ తెలిపారు. ఈ సంద ర్భంగా మధురిమ మాట్లాడుతూ గత ఏడాది జులై నెలలో విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరినట్లు వివరించారు. సమ స్యలను విన్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలు సాను కూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారని మధురిమ తెలిపారు.

# సుందరగిరి గ్రామపంచాయితీ సిబ్బందిని సన్మానించిన మాజీ సర్పంచ్ రమేష్

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ తన పదవీ కాలం పూర్తి అయిన నేపథ్యంలో తన అయిదేండ్ల పరిపాలన పీరియడ్‌లో గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామపంచాయితీ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు శనివారం రోజున ముఖ్య అతిథులు ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్ చేతుల మీదుగా సన్మానం చేశారు. సిబ్బందితో బాటుగా పాలక వర్గం, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, మహిళా స్వశక్తి వీవోఏలు, ట్రాన్స్‌కో సిబ్బంది, స్థానిక ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్థానిక పాత్రికేయులకు మెమెంటో,శాల్వాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి, జడ్పీటీసీలు మాట్లాడుతూ అయిదేళ్ళ పాటు సుందరగిరి గ్రామానికి విశిష్ట సేవల్ని అందించిన సర్పంచ్, ఉపసర్పంచ్, పాలక వర్గాన్ని అభినందించి, భవిష్యత్‌లో మరోసారి గ్రామానికి సేవ చేసే అవకాశం వస్తే కచ్చితంగా, పదవీ అనుభవం ఉన్న మీరు వినియోగించుకోవాలని అభినందించి వారికి ఆత్మీయ సన్మానం చేశారు. తన పదవీ కాలంలో సహకరించిన గ్రామస్థులకు రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ మెడబోయిన తిరుపతి, తాజా, మాజీ



ఉపసర్పంచ్ జంగ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు కంది తిరుపతిరెడ్డి, వంతడ్పుల దిలీప్, కంది శంకర్, బొల్లి సుమలత, బస్వరాజుల వెంకవ్వ, కక్కెర్ల సంజీవ్, జీల శ్రీకాంత్, గ్రామపంచాయితీ సిబ్బంది గందె అనురాధ, కార్తిక్, శ్రీనివాస్, వెంకటస్వామి, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సోషలిజాన్ని సజీవంగా ఉంచడానికి సిపిఐ కృషి

### తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ కీలక పాత్ర
### సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్
### జగిత్యాలలో సిపిఐ సభ్యత్వ నమోదు ప్రారంభం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

సోషలిజాన్ని సజీవంగా ఉంచడానికి సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి వెన్న సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టగా అందులో భాగంగానే జగిత్యాల జిల్లా కార్యాలయంలో శనివారం జగిత్యాల పట్టణ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రమజీవులైన కార్మికులు,రైతు కూలీలు,చిన్న,సన్నకారు రైతులు,అసంఘటిత



రంగ కార్మికులు,బిసి,ఎస్సీ,ఎస్టీలు యువకులు, విద్యార్థులు, మహిళలు మేధావులు,బుద్ధిజీవులు వినియో గించుకోవాలన్నారు.1925లో పార్టీ ఆవిర్భ వించి భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొని సంపూర్ణ స్వరాజ్యమనే నినాదంతో ముందుకు వెళుతున్న సందర్భంలో ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని స్వతంత్రాన్ని సాధించుకునేంత వరకు అలుపెరుగని పోరాటం చేసిందని తెలిపారు.హిందుత్వ అంటే ఒకే దేవుడు,,ఒకే బాష అని,హింధూ ధర్మం అంటే అనేక సంస్కృతులు,విభిన్న దైవ విశ్వాసాలతో కూడిన సెక్యూలర్ మత ధర్మమని ప్రజలు గ్రహించాలని ఇదే భారత కమ్యూనిస్టు పార్టీ కోరు తుందని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కార్య దర్శి వెన్న సురేష్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కోరుకంటి శ్రీనివాస్, శ్రీగాద దేవదాస్, వెన్న మహేష్, పోలోజు గణేష్, అక్కపెల్లి గంగాధర్, మడుపు సురేందర్, కోరుకుంటే జలేందర్, నాగసముద్రపు శివకుమార్ పాల్గొన్నారు.

# షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాలి : తపస్

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*

జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరు కాని 181 మంది ఉపాధ్యాయులకు జారీ చేసిన షోకాజ్ నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని టిపియుఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాద్‌రావులు కోరారు.ఈ మేరకు జగిత్యాల జిల్లా విద్యాశాఖ అదికారి బి.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రాతినిద్యం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి మాసంలో జగిత్యాల జిల్లాలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు గైర్హాజరైన 181 మంది ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ జారీచేసిన షోకాజ్ నోటీసులను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా ఖండిస్తూ,షోకాజ్ నోటీస్ జారీచేసిన 181 మంది ఉపాధ్యాయులలో కొద్ది మంది శిక్షణ తరగతులను హాజరైనవారు కూడా ఉన్నారు.అలాగే కొద్దిమంది పరీక్ష విధుల్లో ఉన్నవారు,కొద్దిమంది మెటర్నరీ లీవులో ఉన్నవారు,కొద్దిమంది అనారోగ్య కారణంగా సెలవు తీసుకున్నవారు,కొద్దిమంది అత్యవసర విధుల నిమిత్తం సెలవులో ఉన్నారు.అట్టి ఉపాధ్యాయులు మాత్రమే గైర్హాజరైనారు.ఏ ఒక్కరూ బాధ్యత రాహిత్యంగా గైర్హాజరు కాలేదు.కావున జిల్లా విద్యాశాఖ జారీచేసిన షోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తపస్ జిల్లా శాఖ పక్షాన డిఈవోకి విన్నవించారు.



# జగిత్యాల వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల అర్బన్ తిప్పన్నపేట్ గ్రామంలో పలు అభివృద్ధి పనులు,3 కిలో మీటర్ల వరకు రోడ్డు మరమ్మత్తులు పనులకు అంచనా వ్యయం రూపొందించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మెలిసి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనే గ్రామాల అభివృద్ధితో పాటు రైతాంగ మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు రూపొందించడం జరిగిందన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ప్రతి హామీని నెరవేరుస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.గ్రామాలలో రోడ్లు డ్రైనేజిలు తాగునీటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వెంట గ్రామ నాయకులు యువ నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## టాస్ జిల్లా సమన్వయకర్తగా చెట్‌పల్లి స్వప్న

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ హైదరాబాద్ జగిత్యాల జిల్లా సమన్వయ కర్తగా చెట్‌పల్లి స్వప్న నియమితులయ్యారు.జగిత్యాల జిల్లాలోని సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో మైక్రో బయోలోజీ విభాగాధిపతిగా పనిచేస్తున్న స్వప్నను జగిత్యాల సమన్వయకర్తగా ఉస్మానియా యూనివర్సిటి ప్రొ.జోనల్ కో ఆర్డినేటర్ విఠల్ నియమిస్తూ శనివారం నియామకపత్రాన్ని అందించారు.చెట్‌పల్లి స్వప్న నియామకం పట్ల గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.శ్రీలత,వివిధ విభాగాదిపతులు జ్యోతి,మశ్రత్ బుతోల్,సమతలతో పాటు,కొక్కుల రాజేష్,సుధాకర్, మనోహర్, శశి,శ్రీరామ్,విజ్ఞాన్,శమంత్ అభినందించారు.

# బైపాస్ రోడ్డు నిర్మాణంలో రైతులను న్యాయం

### -ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్



మెట్‌పల్లి - ప్రభాతవార్త : మెట్‌పల్లి ప్రాంతంలో చేపడుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణంలో రైతులకు న్యాయం జరిగేలా బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలు అధికారులకు సూచించారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులోని విఆర్ఎం గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు బాధిత రైతులతో శనివారం జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని బాధిత రైతులు బైపాస్ రోడ్డులో తాతల కాలం నాటి విలువైన వ్యవసాయ భూములు కొల్పోతున్నందున దానికి బదులు వేరేచోట విలువ గల భూమి కానీ అంతే విలువ గల నష్టపరిహారం ఇవ్వాలని రైతులు మారు మురళిధర్‌రెడ్డి, హరితలు బాధతో సమస్యలను తెలుపుతూ వినతి పత్రంను అందజేశారు. రైతులు సమస్యలు తెలుపుతుండగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కల్పించుకుని మీరు చేస్తున్న పనతో రైతులు పూర్తిగా నష్టపోతున్నారాని జాతీయ రహదారి పిడి అజయ్మణికుమార్, కోరుట్ల ఆర్డీఒ రాజేశ్వర్‌లను నిలదీశారు. గ్రీన్ ఫీల్డ్ పేరిట భూ సర్వే చేసినప్పుడు రైతులతో బహిరంగ సమావేశం ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. చేసిన సర్వేను మారుస్తూ మూడు సార్లు చేయవలసిన అవసరం ఎందుకు ఏర్పడిందని అడిగారు. బైపాస్ రోడ్డును గ్రామాలకు రెండు, మూడు కిలోమీటర్ల దూరం నుంచి వేయడానికి రైతులు, ప్రజలను పరిగణలోకి తీసుకోవాల్సి న బాధ్యత అధికారులది కాదన్నారు. బైపాస్ రోడ్డులో కొల్పోతున్న భూముల బహిరంగ ధరన పరిగణలోకి తీసుకుని రైతులతో మాట్లాడి మూడు ఇంతలు ఇవ్వాలని నిబంధనలు జాతీయ రహదారిలోని చట్టంలో ఉందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి రిఅలైన్‌మెంట్ చేసి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యలను ఢిల్లీకి తీసుకెళ్ళి జాతీయ రహదారి చైర్మెన్, మంత్రులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రైతులు విలువైన భూములకు సరైన పరిహారం చెల్లించడానికి రీఅలైన్‌మెంట్ చేయాలని, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, మాజీ ఎంపిపి తోగిటి అంజయ్య, జెట్టి లింగం, అనిరెడ్డి తిరుపతిరెడ్డి, మహ్మద్, జలపతిరెడ్డి, గూడురు తిరుపతి, రైతులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న పంటను పరిశీలించిన వ్యవసాయాధికారి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : మండల కేంద్రంలోని రైతుల మొక్కజొన్న పంటలను వ్యవసాయాధికారిణి దీపిక శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో యాసంగి మొక్కజొన్న పంటలో ఎండు తెగులు వస్తుందని రైతులు జాగ్రత్త వహించాలని సూచించారు. ఎండు తెగులు సోకడం వలన పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని, పంటపై రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దీని నివారణకు కాపర్ యాక్సిక్లోరైడ్ మూడు గ్రాములు, ఒక లీటర్ నీటికి కలిపి మొదలు దగ్గర పడేటట్లు పిచికారి చేయాలని సూచించారు. ఆమెవెంట ఏఈఒ నరేష్, రైతు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డిపిఒ, డిఎల్‌పిఒ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

### -కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



మల్లాపూర్ - ప్రభాతవార్త : డిపిఒ, డిఎల్‌పిఒ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు మల్లాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో డిపిఒ, డిఎల్పిలు ఇటీవల నిర్వహించిన ప్రత్యేక అధికారుల నియమకాలలో, పంచాయితీ కార్యదర్శిల బదిలీల విషయంలో ఒక జూనియర్ అసిస్టెంట్‌ను పెట్టుకుని డబ్బులు వసూలుకు పాల్పడుతున్నారాని, ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారాని తెలిపారు. అలాగే గ్రామాల్లో లే అవుట్ల విషయంలో అక్రమంగా పర్మిషన్ ఇస్తూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారాని బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు అనూకూలంగా వ్యవహరిస్తున్నారాని తెలిపారు. ఇట్టి విషయంలో ఓ ప్రభుత్వ అధికారి బిఆర్ఎస్ నాయకుడిగా వ్యవహరిస్తూన్నాడాని ఇట్టి వారిపై తక్షణమే విచారణ జరిపించి చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని కా ంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, గజ్జి గంగారెడ్డి, ఎంపిటిసి మల్లయ్య, ఎంపిటిసి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నల్ల శ్రీనివాస్, నారాయణ, లక్ష్మారెడ్డి, కోట సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తా

### -ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని శనివారం మెట్‌పల్లి మార్కజి ఇంతె జామీ కమిటి మిల్లత్ ఎ ఇస్లామియా అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా ఎమ్మెల్యే సంజయ్‌కు వినతి పత్రం అందజేశారు. కాగా పట్టణంలో ఉర్దూ మీడియం పాఠశాల, షాదీఖానా, వెల్లుల్ల రోడ్‌లోని ఖబ్రాస్థాన్, వెంకట్రావుపేట్‌లోని ఈద్గా, పట్టణంలోని మసీదులలో అభివృద్ధి పనులు చేపట్టాలని, ముస్లిం మైనార్టీల అర్థిక అభివృద్ధి కోసం సబ్సిడి ఋణాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ

ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని, ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడతామని, ముస్లింల అర్థిక అభివృద్ధి కోసం సబ్సిడి ఋణాలు అందజేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర ్మంలో కమిటి సభ్యులు షేక్ సాదక్, సాజిద్, జావిద్, నయిం, అజార్, అప్రోజ్ రాహుఫ్, ఆలీమ్, యూసుఫ్, తోఫిక్, వాజిద్, మసూద్, లాలా, మసీద్, పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## గురుకుల పాఠశాలలను సందర్శించిన చెన్నూరు ఎమ్మెల్యే



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : మెట్‌పల్లి పట్టణంలోని పలు గురుకల పాఠశాలలను చెనూ ్నరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని ప్రో గ్రెసివ్ పేరెంట్ లీగ్ గురుకుల పాఠశాల తల్లిదండ్రులు మార్యదపూర్వకంగా కలిసి పలు సమస్యలను పరిష్కారించాలని విన్నవించి వినతి పత్రం అందజేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ గురకుల పాఠశాలలో సరైన మెను నిర్వహించడం లేదని, అంతకుముందు గల మెనూ పిల్లలకి సరిపోవడం లేదని మెనూకు తగిన విధంగా నిధులు కేటాయించాలని కోరారు. గురుకులాల హెడ్ ఆఫీస్ ఆధికారులు ప్రతి నెల ఒకటి రెండు సార్లు తెలంగాణాలోని అన్ని గురుకుల పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పిల్లల ఎలా చదువుకుంటున్నారో, పర్యవేక్షణ చేయాలని కోరారు. ఇంటర్ విద్యార్థులకు కౌన్సి లింగ్ క్లాసులు ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత ్మహత్యలకు పాల్పడుతున్నారాని వివరించగా ....స్పందించిన ఎమ్మెల్యే ఇట్టి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెస్ పేరెంట్ లీగ్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ గోరుమంతుల సురేంధర్, కంబ నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు తరి స్వామి, మెట్‌పల్లి స్కూల్ అధ్యక్షుడు దేవులపల్లి శంకర్, ప్రవీణ్, పొట్ట ప్రేమ్, బర్ల లక్ష్మణ్, మాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజశేఖర్‌రెడ్డి

మల్లాపూర్ - ప్రభాతవార్త : మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో స్థానిక కా ంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి ఆధ్వర్యంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా దామెర రాజశేఖర్‌రెడ్డిని నియమిస్తూ శనివారం నియమక ఉత్తర్వులు అందజేశారు. ఈ మేరకు నూతనంగా నియమకమైన రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ మరింత బలోపేత దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌ముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

మల్లాపూర్ - ప్రభాతవార్త : జగిత్యాల జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి చెక్‌ముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ఆదర్శ పాఠశాల మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు ఎం.అక్షిత, ఎం. సహస్ర, ఎస్.రిశ్వంత్‌లు ప్రధమ స్థానం సాధించారు. కాగా ఇట్టి విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ అలీమోద్దిన్, ఉపాధ్యాయబృందం శనివారం అభినందించారు.

## క్రికెట్‌లో విజేతగా నిలిచిన గురుదత్త బ్రహ్మణ సంఘ సభ్యులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : బ్రహ్మణ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా పట్టణంలోని శ్రీ గురుదత్త బ్రహ్మణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం నారంభట్ల హరి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో రెంజర్ల శరత్‌శర్మ ఆధ్వర్యంలో క్రికెట్ టీంలో మోహన్ కృష్ణ శర్మ, ఆరుణ్ శర్మ, సంతోష్ శర్మ, గిరిధర శర్మ, సతీష్ శర్మ, తదితరులు సంఘ సభ్యులు ఆర్మూర్‌కు వెళ్ళి క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొని విజయం సాధించారు. సరాఫ్ సంతోష్ శర్మ మ్యాన్ ఆఫ్ ద మా ్యచ్‌గా నిలిచిన వీరికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం ఆవిర్భావ వేడుకలు



**రామగిరి-ప్రభాతవార్త :** భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం ఆవిర్భావ వేడుకలు రామగిరి మండల కార్యాలయంలో శనివారం నాడు పెద్దపల్లి జిల్లా అద్యక్షులు చిలువేరు స్వామి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తద్వార స్వామి తమ జిల్లా కార్యవర్గంతో కలిసి కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.స్వామి మాట్లాడుతూ ప్రతి కార్మికుడు సంఘం బలోపేతానికి సహకరించాలన్నారు.నాయకులు కార్మికుల సమస్యలకు తెలుసుకోని పరిష్కరించి వారికి చేయూతనందించాలన్నారు.కార్మికులందరూ తనను ప్రోత్సహించి ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిరునహరి రాజు,బైరి శంకర్,షరీఫ్,లక్ష్మీనారాయణ,మల్లేశం,సధాకర్,శంకర్,శ్రీను,సతీష్,మల్లేష్ కార్మికులు పాల్గొన్నారు.

# ఆక్యుపంక్చర్ హెల్త్ కేర్ సెంటర్ క్యాలెండర్ ఆవిష్కరణ



**రామగిరి-ప్రభాతవార్త :**లయన్స్ క్లబ్ సెంటినరికాలని ఆద్వర్యంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య కు సంబంధించిన ప్రకృతి వైద్య,ఆక్యుపంక్చర్ హెల్త్ కేర్ సెంటర్ క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పీటీసి గంట వెంకటరమణా రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ ప్రకృతి వైద్యం అనేది జీవన విదానం అని,ప్రాచీన కాలంలో మనిషి జీవితం ప్రకృతి తో మమేకమై ఉండేది కానీ ప్రస్తుత కాలంలో ప్రకృతి విధ్వంసం అవడం వల్ల మానవ జీవితం ప్రశ్నార్ధకంగా మారుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెంటినరికాలని ప్రెసిడెంట్ మొలుమూరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గంట పద్మ,గడ్డం శ్రావణ్,బెల్లం శ్రీనివాస్,మేకల మారుతి,కళాదర్ రెడ్డి,తీగల శ్రీధర్,దొంతుల సురేష్,కొలిపాక సారయ్య పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయం నూతన కార్యవర్గం ఎన్నిక



**రామగిరి-ప్రభాతవార్త :** రామగిరి మండలం సెంటినరికాలనీ లోని శ్రీ కోదండ రామాలయం,శ్రీ శిరిడి సాయిబాబా మందిరం జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేసుకోని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆలయ కమిటి నిర్వాకులు తెలిపారు.కమిటీ అద్యక్షులుగా వనం రాంచందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా గంట వెంకట రమణారెడ్డి,ఉపాద్యక్షులుగా కాటం సత్యం,తిప్పర్తి రవిందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా ముప్పిడి రవిందర్,సహాయ కార్యదర్శిగా కోరుకొప్పుల తులసీ రాం,ట్రెజరర్ గా ఎలిశెట్టి విశ్వేశ్వర్ ను ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే గౌరవ సలహా దారులుగా ఆర్జీ3 జీఎం సుధాకర్,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సిహెచ్ వెంకట రమణ,ఆరెళ్ళి దేవక్క,తోట చంద్రయ్య,కే.వి అనిల్,చిందం మహేష్,కొట్టే సందీప్,గణపతి,తీగల స్వప్న,దర్శుల సంపత్ మరియు మండలంలోని సర్పంచులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# సోషల్ టాలెంట్ టెస్టులో విద్యార్థి ప్రతిభ



**రుద్రంగి ప్రభాతవార్త :** సాంఘీక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో శనివారం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్టులో రుద్రంగి మండలం మానాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థి గుర్రపు అజయ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ప్రథమ బహుమతి సాధించాడు. సోషల్ టాలెంట్ టెస్టులో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి టెస్టుకు అర్హత సాధించడంతో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల యూనిట్ కార్యాలయంలో యాజమానులు, డ్రైవర్లకు రోడ్డు భద్రతపై విడతల వారీగా సమీక్ష, సూచనలిచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకెళ్లరాదని, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పర్మిట్, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ వంటి పత్రాలు కలిగి ఉండాలన్నారు. అనంతరం రోడ్డు భద్రతపై స్టిక్కర్లు వేస్తూ సూచనలు, బ్రోచర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారుల, డ్రైవర్లు, యాజమానులు పాల్గొన్నారు.




# కందేపి రాణి ప్రసాద్ యూట్యూబ్ చానల్‌లో సైన్స్ కథలు




**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త**

ప్రముఖ సాహితివేత్త, సృజన్ చిల్డ్రన్స్ హస్పిటల్ ఎండి డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ యూట్యూబ్ చానల్‌లోని సైన్స్ కథలకు ప్రాచుర్యం లబించింది. ఆంధ్రప్రదేశ్‌లోని కారంపూడి, దాచేపల్లి, పిడుగురాళ్ళ, ఒప్పిచర్ల తదితర పాఠశాలల్లో రాణి ప్రసాద్ సైన్స్ కథలను స్కూల్లోని ఐఎఫ్‌బి ప్యానల్ ద్వారా చూపించి సైన్స్ పట్ల అవగాహన పెంచుతున్నారు. ఆస్మాసిస్, జలచక్రం, గాలికి బరువుంది, ఊపిరితిత్తులు, మెదడు, హెచ్‌టూఓ లాంటి కథలను విద్యార్థులకు చూపిస్తున్నట్లు ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలలిత తెలిపారు. ఫోటోలు, వీడియోలు డాక్టర్ రాణి ప్రసాద్‌కు పంపుతూ కొన్ని పుస్తకాలు పంపించమని ఆమె కోరారు. కరోనా సమయంలో డాక్టర్ రాణిప్రసాద్ తన యూట్యూబ్ చానల్ ద్వారా సైన్స్ కథలను, ఆరోగ్య కథలను ఆడియో, వీడియోలుగా రూపొందించి ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఇంకా రాణి ప్రసాద్ తాను రూపొందించిన పొడుపు కథలు, వ్యర్థ పదార్థాలు, టీచింగ్ ఎయిడ్స్‌ను, అనేక బొమ్మలు తన చానల్ ద్వారా అందరికీ పరిచయం చేస్తున్నారు. విదేశాల్లో ఉన్న తన మిత్రుల పిల్లలకు ఈ వీడియోలను చూపించి నేర్పిస్తున్నామని పలువురు పేర్కొంటు రాణి ప్రసాద్‌ను ప్రశంసిస్తున్నారు. పాఠశాలల్లో తను రూపొందించిన యూట్యూబ్ చానల్ ద్వారా విద్యార్థులకు సైన్స్ కథలు చూపించడం చాల ఆనందంగా ఉందని కందేపి రాణి ప్రసాద్ తెలిపారు.

# ఘనంగా మాజి ఎమ్మెల్యే రమేష్ బాబు జన్మదిన వేడుకలు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** వేములవాడ మాజి ఎమ్మెల్యే రమేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.శనివారం రమేష్ బాబు జన్మదిన వేడుకల్లో సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి హాజరయ్యారు. అనంతరం జన్మదిన శుభకాంక్షలు తెలిపారు.రమేష్ బాబు ఏర్పాటు చేసిన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడురి ప్రవిణ్, నాయకులు ప్రజప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. దివంగత నేత రాజేశ్వరరావు సేవలు మరువలేనివని అన్నారు. రమేష్ బాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్,తెలంగాలలో ప్రజలు ఎనలేని సేవలు అందించడం జరిగిందని అన్నారు.

# సాంకేతికతను మంచి ప్రయోజనాలకు వినియోగించాలి

**- ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి కం లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డి.హేమంత్ కుమార్**

**- క్యాన్సర్ అవగాహనలో పాల్గొన్న లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సాంకేతికతను మంచి ప్రయోజనాలకు వినియోగించుకోవాలని, సమాజంలో పెరిగిపోతున్న క్యాన్సర్ వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని ప్రిన్సిపాల్ జిల్లా, సెషన్స్ జడ్జి కం లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డి.హేమంత్ కుమార్ అన్నారు. శనివారం పెద్దపల్లిలోని ఎల్లమ్మ చెరువు వద్ద క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో ప్రినిసపాల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి సమాజంలో వేగంగా విస్తరిస్తుందని, క్యాన్సర్ నియంత్రణకు పాటించాల్సిన నియమాలు, మన జీవన శైలిలో రావాల్సిన మార్పులు, తదితర అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, మారుతున్న సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో అందరి వద్ద గూగుల్, అంతర్జాలం అందుబాటులో ఉందని, సాంకేతికతను వినియోగిస్తూ విద్యార్థి దశ నుంచి మంచి విషయాలను సమాజంలో జరుగుతున్న అంశాలను తెలుసుకోవాలని, నేషనల్ డిజిటల్ లైబ్రరీని ఐఐటి విద్యార్థులు రూపొందించారని, ఇందులో రెండు కోట్ల వరకు పుస్తకాలు ఆన్‌లైన్‌లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, పిల్లలు మంచి పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, డిసిపి ఎం.చేతన, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, అసంక్రమిత వ్యాధుల నివారణ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ మధూకర్ రెడ్డి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీనివాస్, శంకర్, సంకీర్తన, సిఐ పెద్దపల్లి కృష్ణ, ఎస్ఐ మల్లేష్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ శ్రీపతి సత్తయ్య, బి.సంతోష్, తాని నరేష్, శరత్ తదితరులున్నారు.



# 181 మంది ఉపాధ్యాయులకు జారీ

**- షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాలి - జిల్లా విద్యాధికారి పిఆర్‌టియుటిఎస్ వినతి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరు కానీ 181 మంది ఉపాధ్యాయులకు జారీ చేసిన షోకాజ్ నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని శనివారం జగిత్యాల జిల్లా పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి ,బోయినపల్లి ఆనందరావు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి మాసంలో జగిత్యాల జిల్లాలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు గౌర్హాజరైన 181 మంది ఉపాద్యాయులకు జిల్లా విద్యాశాఖ జారీ చేసిన షోకాజ్ నోటీసులను పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఖండిస్తుంది.షోకాజ్ నోటీస్ జారీచేసిన 181 మంది ఉపాద్యాయులలో కొద్ది మంది శిక్షణ తరగతులను హాజరైన వారు కూడా ఉన్నారు.అలాగే కొద్ది మంది పరీక్షా విధుల్లో ఉన్నవారు,కొద్దిమంది మెటర్నరీ లీవ్‌లో ఉన్నవారు, కొద్దిమంది అనారోగ్య కారణంగా సెలవు తీసుకున్నవారు,కొద్దిమంది అత్యవసర విధుల నిమిత్తం సెలవులో ఉన్నారు. అట్టి ఉపాద్యాయులు మాత్రమే గైరాజరైనారు. ఏ ఒక్కరూ బాద్యతా రాహిత్యంతో గైర్హాజరు కాలేదు. కావున జిల్లా విద్యాశాఖ జారీ చేసిన షోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన డిఈవోకు ప్రాతినిద్యం చేయడం జరిగింది.



# ఏకగ్రత అలవర్చుకుంటే విజయం బానిస అవుతుంది

**- అన్ని రంగాలలో రాణిస్తేనే పురోభివృద్ధి - డిప్యూటి కలెక్టర్ బొద్దుల గంగయ్య**

**చొప్పదండి ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుపై ఏకగ్రతను ఆలవర్చుకుంటే విజయం బానిస అవుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా భూ విభాగం డిప్యూటి కలెక్టర్ బొద్దుల గంగయ్య అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి అద్యక్షతన నిర్వహించిన విద్యార్థులు భవిష్యత్తుకు మార్గాలు అనే అంశంపై నిర్వహించిన అవగాహాన సమావేశంలో ఆయన ముఖ్య అథితిగా పాల్గోని మాట్లాడారు. నేటి ఆదునిక సాంకేతిక రంగంలో విద్యార్థులు రాణించాలంటే అన్ని అంశాలపై సమగ్రమైన పట్టు ఉండాలని అన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే చరిత్రకారులుగా సమాజంలో గుర్తింపును సంపాదించుకుంటారని విద్యార్థులకు సూచించారు. ప్రతి నిమిషం విద్యార్థి జీవితంలో విలువైనదని గుర్తుంచుకోవాలని అన్నారు. నిర్దిష్టమైన ప్రణాళిక ఏర్పాటు చేసుకుని ఉపాధ్యాయుని మార్గ నిర్దేశకత్వంలో చదువు కొనసాగిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. సమయం వృదా చేయకుండా నేటి విద్యార్థులు ముందు జాగ్రత్త పాటించాలని అన్నారు. చదువుతోపాటు మిగితా రంగాలలో కూడా రాణించాలని సూచించారు. మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కళలను సాకారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తాను జీవితంలో అనుభవించిన కష్టసుఖాలను విద్యార్థులకు పంచుకున్నారు. కష్టపడి కాకుండా చదువుపై ఇష్టపడి ఉన్నత శిఖరాలకు ఎదిగానని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా గురుకుల విద్యాలయ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అలివేలు, దీప్తి, గురుకుల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గోన్నారు.



# వారెంటు లేని హామీలతో ప్రజలను ఆగం చేసిన కాంగ్రెస్

**- కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్**

**గంగాధర,ప్రభాతవార్త:** వారెంటీలేని గ్యారెంటీలతో కాంగ్రేస్ అధికారంలోనికి వచ్చి ప్రజలను ఆగం చేస్తుందని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. గంగాధర మండలంలోని విఎస్ గార్డెన్‌లో శుక్రవారం చొప్పదండి నియోజకవర్గస్థాయి బిఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.పదేళ్ళలో బిఆర్‌ఎస్ సర్కారు లక్షా అరువై వేల ఉద్యోగాలు ఉచ్చిందని అన్నారు.ఐదేళ్ళ కాంగ్రేస్,బిజేపిలు కలిసి నిజాలు దాచి... అబద్దాలు ప్రచారం చేశాయని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 7వేల ఉద్యోగాలు ఉచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందని తాము అధికారంలో ఉన్నప్పుడు నిర్వహించిన పరిక్షలను ప్రస్తుతం భర్తి చేసినట్లు చెప్పడం ఏమిటని ప్రశ్నించారు.కాంగ్రేస్‌కు దమ్ముంటే ఫిబ్రవరి నెలాఖరి వరకు 2 లక్షల ఉద్యోగాలు భర్తి చేయాలని డిమండ్ చేశారు.తెలంగాణా రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు.తెలంగాణారాష్ట్రం రాక ముందు 7వేల 7వందల డెబై ఎనిమిది మెగావాట్ల విధ్యుత్ ఉత్పత్తి అయితే కేసిఆరన సియం అయిన తర్వాతా 26 వేల మెగావాట్ల విధ్యుత్ ఉత్పత్తి జరిగిందని అన్నారు.ఇదివరకు ఉన్న బిజేపి ఎంపి బండిసంజయ్ కరీంనగర్‌కు చేసింది ఏమిలేదని అన్నారు. రాఒయే పార్లమెంట్ ఎన్నికల్లో గులాబి జెండా ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు.మాజీ మంత్రి మల్లారెడ్డి మాటాడుతూ కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకా తెలంగాణా అభివృద్ది జరిగిందని అన్నారు.కాంగ్రేస్ నయవంచనతో గెలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, టూరిజం మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఆరుమండలాల బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహసభలను విజయవంతం చేయాలి

**- టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాద్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి**



**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త :** టిపిటిఎఫ్ ద్వితీయ రాష్ట్ర మహసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాద్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యా వైజ్ఞానిక మహసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 11,12 తేదిలలో ఖమ్మంలో జరుగనున్న మహసభలను విజయవంతం చేయాలని ఉపాద్యాయులను కోరారు. ఉపాద్యాయులకు ఈ మహసభలు ఎంతో ఉపయోగపడుతాయని అనేక విషయాలు నేర్చుకుంటారని తెలిపారు. జిల్లాలోని ఉపాద్యాయులు ఈ మహసభల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టపిటిఎఫ్ జిల్లా ఉపాద్యక్షులు మల్లారపు పురుషోత్తం, పాఠశాల ఇంచార్జి ప్రదానోపాద్యాయులు డి రవీందర్, ఉపాద్యాయులు బి గోవిందరావు, లక్ష్మయ్య, శ్రీహరి, సమ్మయ్య, నసీర్, సాంబయ్య, అజయ్, వెంకటేశం, దేవరాజ్, సరిత, ఏజత్ పాతిమా, సంద్యారాణి, సూర్యకళ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉప కులాల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నంకు వినతి



**రామడుగు ప్రభాతవార్త:** రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ ఉపకులాల కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అద్యక్షులు బైరి వెంకటేశం మోచి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఉప కులాల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఎస్సీ ఉపకులాల కుల దృవీకరణ పత్రాలను ఆర్డీఒ ద్వారా కాకుండా తహసీల్దార్ ల ద్వారా ఇచ్చే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాయిల లక్ష్మినర్సయ్య, సిరిపాటి వేణు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అద్యక్షులు బాణాల రాజారామ్, డక్కలి సంఘం జిల్లా అద్యక్షులు ఔషాదం రవీందర్, తల్వార్ పరమేశ్వర్ మాంగ్, మల్లికార్జున్ మాల జంగం గజ్జెల మురళి, గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి కేటిఆర్

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత నక్క రవి తన జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్‌ను హైదరాబాద్‌లో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రవి బర్త్‌డే సందర్భంగా మాజీ మంత్రి కెటిఆర్ స్వీట్ తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బర్త్‌డే విషెస్ తెలిపిన కెటిఆర్‌కు రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ తదితరులున్నారు.



# ప్రధాని మోడీ చేసిన అభివృద్ధితోనే జనంలోకి వెళ్తా

- కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి ఏమిటో గ్రామాల్లోకి వెళితే తెలుస్తుంది
- సొంత పార్టీ కార్యకర్తలనే గుర్తుపట్టని మేధావి వినోద్ కుమార్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్





**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** నేను పక్కా లోకల్ అని, నా ముఖంతోనే జనంలోకి వెళతా అని, నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను చెప్పి ఓట్లు అడుగుతానని, దమ్ముంటే మీరు ఎంపీగా చేసినప్పుడు తెచ్చిన నిధులేమిటో, మీరు చేసిన అభివృద్ధిలో ఏమిటో చెప్పి మీ ముఖాలతో ఓట్లడిగే దమ్ముందా అని బీజేపీ జాతీయ ప్రధాని కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. శనివారం కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లిలోని కోదండ రామాలయం సమీపంలో రూ.10 లక్షల ఎంపీ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన సంజయ్ అనంతరం కరీంనగర్ జిల్లా జైల్ వద్ద రూ.15లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో కొనుగోలు చేసిన అంబులెన్స్, వైద్య పరికరాల సేవలను ప్రారంబించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే పట్టించుకోని మేధావి వినోద్ కుమార్ అని, ప్రజలను గుర్తుపట్టని నాయకుడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్ మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందం ఏమిటో కరీంనగర్ ప్రజలకు తెలుసనని, తనపై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను జనం పట్టించుకోవడం లేదని చెప్పారు. బండి సంజయ్ ఎంపీగా ఏం చేసిండని ప్రశిస్తున్న పొన్నం ప్రభాకర్, వినోద్‌కుమార్‌లు ఒక్కసారి కరీంనగర్-వరంగల్, ఎల్కతుర్తి-సద్దిపేట రోడ్డు వద్దకు వెళితే తెలుస్తుందని, తీగలగుట్టపల్లి ఆర్వోబీ వద్దకు వెళితే, కరీంనగర్ రైల్వే స్టేషన్ వద్దకు వెళితే నేను చేసిన అభివృద్ధి ఏమిటో తెలుస్తుందని, గ్రామాల్లోకి వెళితే మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో తెలుస్తుందని అన్నారు. చేతనైతే మీరు ఎంపీగా ఉన్నప్పుడు ఏం చేశారో చెప్పే దమ్ముందా, స్మార్ట్ సిటీ నిధులు దారి మళ్లిస్తే ఎన్నడైనా మీరు ప్రశ్నించారా, కొట్లాడి ఆ నిధులను తీసుకొచ్చిందెవరో తెలుసుకోండని, సోకాల్డ్ మేధావి వినోద్ కుమార్ అహంకారంతో మాట్లాడుతున్నారని అన్నారు. కరీంనగర్ నియోజకవర్గం బీజేపీకి ఓటేస్తారనే అక్కసుతో ఓటర్లను దూర ప్రాంతాల పోలింగ్ కేంద్రాలను కేటాయించారని పేర్కొన్నారు. అయోధ్య అక్షింతలను కూడా చులకన చేసిన చరిత్ర కాంగ్రెస్ నేతలదని, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు కుహానా సెక్యూలర్ వాదులు అని, హిందువులమని చెప్పుకోలేని చవట దద్దమ్మలు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు అని, బీఆర్ఎస్ నేతలతో బొట్టు పెట్టించి వాళ్ల నోట హిందువులని చెప్పించిన ఘనత బీజేపీదే అని అన్నారు. అద్వానీకి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించడం హర్షణీయమని, అద్వానీకి భారతరత్న బీజేపీ కార్యకర్తకు అందిన గౌరవంగా భావిస్తున్నామని, కరడుగట్టిన దేశభక్తివాది, జన సంఘ్ భాగస్వామి అని, బీజేపీ వ్యవస్థాపకులు అద్వానీ అని, పలుమార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి సేవలు చేసిన నాయకుడని, క్విట్ ఇండియాలో పాల్గొన్న స్వాతంత్ర్య సమర యోధుడని, రథయాత్ర ద్వారా అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి అంకురార్పణ చేసిన మహనీయుడని అన్నారు.

# సదరం సర్టిఫికేట్ల జారీలో సమస్యలు లేకుండా చూడాలి

- సదరం క్యాంపును వీడియో రికార్డు చేయించాలి
- జిల్లా గ్రంథాలయంలో దివ్యాంగుల కొరకు ప్రత్యేక గది ఏర్పాటుకు ప్రణాళిక
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్, ప్రభాతవార్త:** దివ్యాంగుల వైకల్యాన్ని వైద్యుల ద్వారాన నిర్ధారించే ప్రామాణిక పత్రం సదరం జారీలో సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీ సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగుల పెన్షన్‌తో పాటు పలు రాయితీల అమలు ప్రామాణికంగా నిలిచే సదరం సర్టిఫికేట్ల జారీలో దివ్యాంగులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. స్లాట్ బుకింగ్ కొరకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కన్న ఎక్కువ వసూలు చేసే కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. సదరం సర్టిఫికేట్లు అనర్హులకు అందకకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, సిసి కెమెరాల ద్వారా రికార్డు చేయించాలని పేర్కొన్నారు. దివ్యాంగులకు సర్టిఫికేట్ల జారీలో అలస్యం కాకుండా చూడాలని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, అపార్ట్‌మెంట్‌లలో దివ్యాంగుల కొరకు ర్యాంపులు, లిఫ్ట్ సౌకర్యం ఉండేలా చూడాలని, ఆ దిశగా ఏర్పాట్లు జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. దివ్యాంగులకు జారీ చేసే సర్టిఫికేట్లు, పథకాలలో ఎవైన సమస్యలు ఉన్న, అనర్హులను గుర్తించిన వాటి గురించి రాత పూర్వకంగా వ్రాసి ఇవ్వాలని సూచించారు. జిల్లాలో దివ్యాంగులను గౌరవించుకుంటు గణతంత్ర దినోత్సవం నాడు ప్రభుత్వ శాఖలలోని వివిధ హోదాలలో పనిచేసే ఉద్యోగులందరిని సత్కరించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరరం జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో మధ్యాహ్నం 1:00 గంటల నుండి 2:00 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. దివ్యాంగులపై జరిగే దాడులపై సరైన న్యాయం జరిగేలా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లకు తగిన ఆదేశాలజారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా దివ్యాంగుల కొరకు జిల్లా సెంట్రల్ లైబ్రరిలో ప్రత్యేక గదిని ఏరాప్టఉ చేయడానికి ప్రణాళికను రూపొందించాలని, వాటి కొరకు అవసరమైన పుస్తకాలు ఉన్నట్లయితే వాటిని అందించాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ సరస్వతి, జిల్లా వైద్యాధికారి కె.దళిత దేవి, ప్రధాన ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ వీరారెడ్డి, డిఆర్డిఓ శ్రీలత, జడ్పి సీఈఓ పవన్ కుమార్, ఎల్డిఎం ఆంజనేయులు, పిడి మెప్మా రవీందర్, సిఐ సరిలాల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటలెక్చువల్ ప్రాపర్టీరైట్స్‌పై అవగాహన సదస్సు

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయంలో సైన్స్ కళాశాలలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, కెరియర్ గైడెన్స్ అను అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, నోడల్ ఆఫీసర్ ఫర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ డాక్టర్ ఏ.జయంతి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సును శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సంకసాల మల్లేష్ ప్రారంభించి, ప్రసంగించారు. ఆవిష్కరించినటువంటి శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణను ఏ రకంగా పేటెంట్ చేసుకోవచ్చు, ఆ పేటెంట్ వాణిజ్యపరంగా వాడుకోవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు ఆయన తెలియజేశారు. అనంతరం డాక్టర్ జయంతి మాట్లాడుతూ.. ఇంటలెక్చువల్ ప్రాపర్టీస్, కెరీర్ గైడెన్స్ గురించి వివరించారు. విద్యార్థులు తాము ఆవిష్కరించినటువంటి కొత్త విషయాలను పేటెంట్ అప్లై చేసుకోవడం, పేటెంట్‌ని ఏ విధంగా వారి పేరు మీద పొందడం అనే విషయాలను కూలంకషంగా తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో సైన్స్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, టీచింగ్ ఫ్యాకల్టీ పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

# అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థులు సిల్వర్ జోన్ వారు నిర్వహించిన జి.కె.ఒలంపియాడ్‌లో అత్యుత్తమ ఫలితాలతోపాటు బంగారు పతకాలు సాధించిన సందర్భంగా శనివారం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా కీలకమని, వారికి పలు పోటీ పరీక్షలలో జయకేతం ఎగురవేయడానిక ఎంతగానో దోహదపడుతుందని, అగ్రామిగా ఉండాటానికై చేయూతనిస్తాందని అన్నారు. ప్రముఖ పోటీపరీక్షల సంస్థ అయిన సిల్వర్ జోన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి జికె ఒలంపియాడ్‌లో పాఠశాలకు చెందిన పెరటి మయాంక్ రెడ్డి 3వ తరగతి, పి.ఇందు హాసిత, కె.హానీష్ రెడ్డి 4వ తరగతి, మహ్మద్ జైన్ సిద్ధిక్ 5వ తరగతి, వి.జయంత్ 7వ తరగతి, జి.జోయల్ డెవిస్ 4వ తరగతి అత్యుత్తమ పోటీ ప్రదర్శనతో బంగారు పతకాలు గెల్చుకున్నారని, రాష్ట్ర స్థాయిలో ఘనవిజయాలను సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. విజేతలకు పుష్పగుచ్చాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే మరిన్ని జాతీయ స్థాయి పరీక్షలలో విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అచీవర్స్ పాఠశాలలో ఘనంగా మై జూడే ప్రదర్శన

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు మై జూడే ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల జంతువుల వేషధారణలో అలరించారు. దీనిలో విద్యార్థులు వివిధ రకాల జంతువులైన జలచరాలు, వన్యప్రాణులు, పెంపుడు జంతువులు వాటి సంరక్షణ, ఆహారపు అలవాట్ల గురించి ప్రయోగాత్మకంగా వివరించారు. జీవవైవిద్యం అటవీ సంరక్షణ వంటి విషయాలలో కూడా ప్రదర్శన నిర్వహించి అడవులను సంరక్షించడం మనందరి బాధ్యత అని, దాని ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు అదిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బిఆర్ఎస్ పార్టీ.. పదవుల కోసం పాకులాడే పార్టీ కాదు

**- ప్రజాసమస్యలపై పోరాడే పార్టీ.. కేసిఆర్ ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నాడు.. బోయినపల్లి వినోద్‌కుమార్**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఓటములు, గెలుపులు వస్తు, పోతుంటాయి.. ప్రజలకు చేసిన మంచి పనులు మాత్రం శాశ్వతంగా వారి గుండెల్లో నిలిచిపోతాయి. అదే విధంగా తెలంగాణ సాధించిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 10సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రజలకు చేసిన అభివృద్ధి, మంచి వారి గుండెల్లో పదిలంగ ఉండిపోయిందని, బిఆర్ఎస్ పార్టీ పదవుల కోసం పాకులాడే పార్టీ కాదని.. ఎల్లప్పుడు ప్రజల సమస్యలపైననే.. పోరాడే పార్టీ అని, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని సాయిరూప గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ప్రజా కృతజ్ఞత సభకు బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథులుగా హజరైయ్యారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కృతజ్ఞత సభలో బిఆర్ఎస్ నేత వినోద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను, ఎన్నో ఆటుపోట్లను, ఎన్నో పోలీస్ దెబ్బలను, ఉద్యమ బిడ్డలు ముద్దాడారని, బెదిరింపులకు అదిరిపోలేదని వినోద్‌కుమార్ అన్నారు. కేసిఆర్ ఉద్యమాన్ని మొదలుపెట్టిన సమయంలో వేళ్లమీద లెక్కపెట్టే మంది ఉన్నారని, ఆ తర్వాత కొట్లాది మంది ఆయన వెంట నడిచారని, తెలంగాణ సాధించిన విధానాన్ని ఆశేశంగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు బోయినపల్లి వినోద్‌కుమార్ వివరించారు. బిఆర్ఎస్ పార్టీ రాజకీయంగా 1.8 ఓట్ల తేడాతో ఓడిపోయినప్పటికి కేసిఆర్ మాత్రం ప్రజల గుండెల్లో చిరస్థాయికి నిలిచిపోయాడని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు నోచుకోలేని, ఆచారణకు సాధ్యంకాని, హామీలు ఇచ్చి, ఇప్పుడు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని వినోద్‌కుమార్ తీవ్రంగా దుయ్యబట్టారు. రెండు నెలలైన గడవకముందే కాంగ్రెస్ పార్టీ విధానాలతో ప్రజలు విసిగిపోతున్నారని, ఆ పార్టీపై ప్రజలంతా అసహనం వ్యక్తం చేస్తున్నారని బోయినపల్లి అన్నారు. ఒటమి తర్వాత కేసిఆర్ ప్రణాళిక బద్దంగా బిఆర్ఎస్ పార్టీ మళ్లి రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చేలా చర్యలు చేపడుతున్నారని వినోద్‌కుమార్ అన్నారు. ఢిల్లీలో తెలంగాణ గొంతుక వినపడాలంటే రాష్ట్రం నుండి బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు అధిక సంఖ్యలో గెలవాలని, ప్రజలు ఆశీర్వాదించాలని కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీకి గతంలో 50వేల మెజార్టీ ఇచ్చారని, రేపు రాబోయే ఎన్నికలలో లక్ష మెజార్టీతో గెలిపించి, జిల్లా అభివృద్ధికి చేయుతనివ్వాలని వినోద్‌కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించుకున్న ప్రజలు కొందరి మాయమాటలతో మొన్నటి ఎన్నికలలో మోసపోయారని, ఇప్పుడు ప్రజలకు తెలిసివచ్చిందని, కరీంనగర్ జిల్లా అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగిపోవాలంటే.. బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు 15మంది సభ్యులు పార్లమెంట్‌లో ఉండాలని ప్రజలు ఐక్యంగా ఉండి, బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, హుజురాబాద్ ఎన్నికలలో ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా కేసిఆర్ పరిపాలనకు కృతజ్ఞతగా తనను గెలిపించిన నియోజకవర్గంలోని ఓటర్ దేవుళ్లకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఎవరు అధైర్యపడవద్దని, మళ్లి మన ప్రభుత్వం వస్తుందని కౌశిక్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఎవరి ఏ సమస్య వచ్చిన స్పందిస్తానని, ఎవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కృతజ్ఞత సభలో కరీంనగర్ జెడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మాజీ కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, నియోజకవర్గంలోని ఎంపిపిలు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హజరైయ్యారు.

## కిట్స్‌లో 20మంది విద్యార్థులు ఉద్యోగాలలో ఎంపిక



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** విధ్యార్థి తాను చదువుకున్న విషయంపై ఉద్యోగం సాధించడం ఎంతగానో ఆనందాన్నిస్తుందని కిట్స్ (కమల ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డైరెక్టర్ కందుదూరి శంకర్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న 20మంది విద్యార్థులకు ఏ.జి.ఐ. గ్లాస్ ప్యాక్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ కందుకూరి శంకర్ తెలిపారు. ఈ సందర్బంగా కళాశాల డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ పారిశ్రామిక ఉద్యోగాల ఆవశ్యకత గురించి జరిగిన సమావేశంలో ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేసారు. విద్యార్థి అభ్యున్నతికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉద్యోగంలో చేరిన తర్వాత తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తెచ్చే విధంగా ప్రవర్తించాలన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్‌లో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా వస్తాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈశ్వరయ్య, ఉపాధి శిక్షణ అధికారిని డాక్టర్ విజయలక్ష్మి, ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎం వి సతీష్‌కుమార్‌లు మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ విధ్యార్థులకు పరిశోదన రంగంలో ఎన్నో అవకాశాలు ఉంటాయన్నారు. ఉద్యోగంలో చేరిన తర్వాత తాము మ్యాన్‌ప్యాక్చర్ చేస్తున్న వస్తువులను గమనిస్తూ కొత్త కొత్త పారిశ్రామిక విధానాలను అభివృద్ధి చేసే విధంగా పనిచేయాలన్నారు. దాదాపు 50మంది విద్యార్థులు రాత పరీక్షకు హజరుకాగా, కేవలం కిట్స్ కళాశాల విధ్యార్థులు మాత్రమే కాకుండా వేరే కళాశాల విద్యార్థులను కూడా పరీక్షకు అనుమతించినట్లు వివరించారు. రాత పరీక్షలో ఉత్తీర్ణత పొందిన వారికి టెక్నికల్ రౌండ్, హెచ్ఆర్ రౌండ్ నిర్వహించి 20మంది మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించారన్నారు. ప్రతి సంవత్సరం మెకానికల్ ఇంజనీరింగ్ విధ్యార్థులకు పారిశ్రామిక రంగాలలో ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జి డాక్టర్ మల్లయ్య, కో ఆర్డినేటర్ వంశీకృష్ణ, ప్లేస్మెంట్ సహాయకుడు భాస్కర్, అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మక్క - సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని కేశవపూర్ లో శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతర పోస్టర్ ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాట్లు చేయాలని ఆయన జాతర నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, స్థానిక కౌన్సిలర్ పాతకాల రమేష్, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, గాజుల భాస్కర్, బొద్దుల అరుణ రవీందర్, పిఏసిఎస్ డైరెక్టర్ తిరుపతి రావు, సమ్మక్క సారలమ్మ జాతర శాశ్వత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ వార్డు సభ్యురాలికి వీడ్కోలు.. పిసిసి మెంబర్ సన్మానం

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామపంచాయతీ నుండి కాంగ్రెస్ పార్టీ పక్షాన గెలిచిన 7 వ వార్డు సభ్యురాలు సుకాసి సౌందర్యమ్మ పదవికాలం పూర్తి కావడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో అదే గ్రామానికి చెందిన పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డితో పాటు మండల నేతలు ఒడ్డేపల్లి కొమురయ్య, జున్నుతుల మధుకర్ రెడ్డి, అడిగొప్పుల సంపత్, ప్రతాప్ రెడ్డి, హరీష్‌రెడ్డి, అడిగొప్పుల వెంకన్న, ఎలబాక సదయ్యతో పాటు తదితరులు ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించారు.






## కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పరిశోధకురాలు జక్కే పద్మకు డాక్టరేట్ ప్రధానం



**జమ్మికుంట, ప్రభాత వార్త:** కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పరిశోధకురాలు జక్కే పద్మకు డాక్టరేట్ ప్రకటించినట్లు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి పి. మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిక్కన మహాభారతం - మౌసల నుండి స్వర్గారోహణ పర్వం వరకు విమర్శనాత్మక పరిశీలన అనే అంశంపై విశ్రాంతాచార్యులు కె. యాదగిరి పర్యవేక్షణలో పద్మ పిహెచ్‌డి పూర్తిచేశారు. కురుక్షేత్ర యుద్ధం తర్వాత పాండవులు, యాదవులు, కృష్ణుడు, ద్వారకా నగరం ఏ విధంగా అంతరించడం జరిగింది. ధర్మరాజు ఒక్కడే స్వశరీరంతో స్వర్గారోహణం చేయగలగడానికి గల కారణాలను, పరిశోధన వల్ల సాధించిన ఫలితాలను పద్మ తన పరిశోధనలో వెల్లడించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన జక్కే పద్మ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల నల్లగొండలో తెలుగు అధ్యాపకురాలుగా విధులు నిర్వర్తిస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ జక్కే పద్మను అభినందించారు.

## జమ్మికుంట పట్టణ సిఐ బదిలీ... ఇంచార్జిగా హుజురాబాద్ రూరల్ సిఐ సంతోష్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ సిఐ బార్పాటి రమేష్ శనివారం బదిలీ అయ్యారు. సిఐ రమేష్‌ను జిల్లా పోలీస్ అధికారులు కరీంనగర్ సిపి కార్యాలయంలో రిపోర్టు చేయవల్సిందిగా ఆధేశించినట్లు తెలిసింది. జమ్మికుంట ప్రస్తుత ఇంచార్జి సిఐగా హుజురాబాద్ రూరల్ సిఐ సంతోష్‌ను బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో ఎన్నికలకు ముందు జిల్లా పోలీస్ కమీషనర్ అభిషేక్ మెహంత్ బాధ్యతలు స్వీకరించాక శాంతి భద్రతల విషయంలో అనేకమైన శాస్త్రీయకోణాలు చోటు చేసుకోవడం మూలంగా, శాంతి భద్రతలు జిల్లాలో నిలకడగా ఉన్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పరిధిలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులపై వచ్చిన ఫిర్యాదుల మూలంగా ఇప్పటికే 4-5 పోలీస్ స్టేషన్‌లలో మార్పులు చేర్పులు జరిగాయి. జిల్లా నలుమూలాల ఇసుక అక్రమ రవాణా, గంజాయి అక్రమ రవాణాలాంటి సంఘటనలు అరికట్టబడ్డాయి. శాంతిభద్రతల విషయంలో జిల్లా ప్రశాంతంగా ఉందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సిఐ రమేష్‌పై ఆరోపణల మూలంగానే అర్ధంతరంగా మార్పు జరిగినట్లు తెలిసింది.

## మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో

# రైతులకు సాగునీరు

**కమలాపూర్, ప్రభాత వార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండల పరిధీలో గల కానిపర్తి, శంభునిపల్లి, గూడూరు తదితర ఆరు గ్రామాల రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో సాగు నీరు సౌకర్యం కలిగిందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్ తెలిపారు. గత కొద్ది రోజులుగా ఆయా గ్రామాల రైతులు సాగు నీరు అందక ఇబ్బంది పడుతున్నారని, ఆయా గ్రామాల రైతుల సమస్యను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ దృష్టికి తీసుకవెళ్ళగా ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రైతుల సమస్యలను వివరించినట్లు తెలిపారు. దీంతో మంత్రి స్పందించి ఎస్ఆర్ఎస్‌పి అధికారులతో మాట్లాడి రైతులకు సాగు నీరు సరఫరాను పునరుద్దరించారని తెలిపారు. సాగు నీటి సమస్యను పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి, నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతపై నెగ్గిన అవిశ్వాసం

**- పదవీ కోల్పోయిన బిఆర్ఎస్ మున్సిపల్ చైర్ పర్సన్ సునీత**
**- 12 మంది కౌన్సెలర్లు అవిశ్వాసానికి ఓటు**



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీతపై అవిశ్వాసం నెగ్గింది. కౌన్సెలర్లు జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాసంపై తీర్మాణం చేసి అందించగా, కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఆర్డీఓ మధు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయగా, 12 మంది కౌన్సెలర్లు ముత్యం సునీతపై అవిశ్వాసానికి చేతులు లేపారు. దీంతో చైర్ పర్సన్ ముత్యం సునీత తన పదవిని కోల్పోయారు. మున్సిపల్‌లో మొత్తం 15 మంది కౌన్సెలర్లు ఉండగా, అందులో ఒకరు సిద్ద కనకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, 14 మందిలో 12 మంది కౌన్సెలర్లు గాజు లక్ష్మి, పసిడ్ల మమత, నిషాద్, బిరుదు సమత, గొట్టం లక్ష్మి, చింతల సునీత, అనుమాల అరుణ, దున్నపోతుల రాజయ్య, కూకట్ల గోపి, గుర్రాల శ్రీను, తిరుపతి, ఊట్ల వరప్రసాద్‌లు అవిశ్వాసానికి అనుకూలంగా చేతులు లేపారు. సొంత బిఆర్ఎస్ పార్టీ కౌన్సెలర్లు సైతం బిఆర్ఎస్ పార్టీ చైర్ పర్సన్ ముత్యం సునీతకు షాకిచ్చారు. అవిశ్వాసం నెగ్గిన సమావేశ నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తానని సంబంధిత శాఖలకు అవిశ్వాసం నెగ్గి చైర్ పర్సన్ పదవీ ఖాళీ ఉందని నివేదిక పంపించిన అనంతరం తదుపరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహిస్తామని ఆర్డీఓ తెలిపారు.

## పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కేటాయించాలి



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన తనకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని ఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర శనివారం గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఎన్ఎస్‌యుఐలోవిద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తూ 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్న పార్టీ బలోపేతానికకి కృషి చేస్తానని శ్యాంసుందర్ పేర్కొన్నారు.

## చనిపోయిన గని కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఇటీవల ప్రమాదవశాత్తు చనిపోయిన ఆర్జీ 1 ఏరియా సింగరేణి కార్మికుడు సమ్మిరెడ్డి (ఓర్‌మెన్) కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాం కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో సింగరేణి సిఅండ్ఎండి బలరాం నాయక్‌ను శనివారం హైదరాబాద్ కార్యాలయంలో శ్యాం కలిసి భేటీ అయ్యారు. సింగరేణిలో కార్మికుల సమస్యలను శ్యాం సిఅండ్ఎండి దృష్టికి తీసుకెళ్లారు. సింగరేణి సిఅండ్ఎండి ఎస్టీలకు 665 బ్యాక్ లాగ్ ఉద్యోగాలు కల్పించి, చరిత్ర సృష్టించినందుకు సిఅండ్ఎండి బలరాం నాయక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి కార్మికులకు గనుల వద్ద కల్పించాల్సిన సౌకర్యాలను సిఅండ్ఎండి దృష్టికి తీసుకెళ్లారు. సిఅండ్ఎండి సానుకూలంగా స్పందించారని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పెర్క శ్యాం తెలిపారు.

### విజయ రమణా రావుకు వేద పండితులు ఆశీర్వవచన

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి లోని సిరి పంక్షన్ హాల్‌లో నియోజక వర్గ విశ్వ బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో వేద మంత్రాలతో శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావును ఘనంగా శాలువాతో సత్కరించి అర్చకులు ఆశీర్వాదించారు. కార్యక్రమంలో నియోజక వర్గ విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు కందుకూరి ఈశ్వర చార్యులు, ప్రధాన కార్యదర్శి కోటగిరి వేణు మాధవ చారి, కోశాధికారి నాగుల మల్యాల వీరచారి, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణచార్యులు, స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు కందుకూరి ప్రకాష్ రావు తదితరులున్నారు.

## పంచాయతీ పాలక వర్గాన్ని ఘనంగా సత్కరించిన ఫ్యాక్స్ వైస్ చైర్మన్ రమణా రెడ్డి



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్‌లో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి తంగళ్ళపల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని శాలువా, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి పడిగల మానస మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా పంచాయతీ పాలక వర్గం చేసిన సేవలను కొనియాడారు. పదవులు ఉన్న లేకున్న గ్రామానికి సేవ చేయాలని అన్నారు. పాలక వర్గానికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన రమణారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజన్న, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు ఎడమల శ్రీధర్ రెడ్డి, యూత్ క్లబ్ అధ్యక్షులు ఆసాని జనార్దన్ రెడ్డి, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామా గౌడ్, ఎఎంసి మాజీ డైరెక్టర్ సద్ద రోజా, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాపల్లి ఆనందం, యూత్ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్, రెడ్డి సంఘం అధ్యక్షుడు ఎడమల బాల్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాటల రూపంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం అవగాహన



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జనగామ రాజనర్సు బృందం పలు అంశాలపై పాటల రూపంలో శనివారం అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను, ఆడ పిల్లలను పుట్ట నిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం అంటూ బేటీ బచావో బేటీ పడావోపై, అదేవిధంగా ప్రభుత్వ పథకాలపై పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. యువత పెడదారి పట్టకుండా సన్మార్గంలో నడవాలని, నేతి యువత 30 సంవత్సరాలు నిండకుండానే రోడ్డు ప్రమాదాల్లో, అనారోగ్యాలతో మృతువ్యాత పడుతున్నారని, తల్లిదండ్రులకు శోఖాన్ని మిగులుస్తున్నారని, నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరంగ్రహించాలంటూ... తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలని పాటల రూపంలో కళ్లకు కట్టినట్లుగా అవగాహన కల్పించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలలో అమలవుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కళాకారులు ఈదునూరి పద్మ, కోండ్ర వెంకటేశ్వర్లు, ఇల్లందుల మల్లేష్, జిన్న రమ, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, కన్నూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి, ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## రాచర్ల జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు





ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

రాచర్ల జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శనివారం వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు డాన్సులు, పాటలతో ఆనంద కేరింతలతో కార్యక్రమం విజయవంతం చేశారు. అలాగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన 67వ జాతీయ స్థాయి జార్ఖండ్‌లో నిర్వహించి ఉషు పోటీల్లో, తమిళనాడులో నిర్వహించిన వాలీ బాల్ గేమ్స్‌లో పాల్గొన్న కళాశాల విద్యార్థులను మెడల్స్‌తో సత్కరించారు. ముఖ్య అఇథిగా చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి.సురేంద్ర బాబు హాజరయ్యారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడిలకు లోనుకాకుండా ధైర్యంగా ఉండి, క్రమబద్ధంగా చదివి విజయం సాధించాలని చాలా ఉదాహరణ విషయాలు చెప్పి ధైర్యాన్ని నింపారు. యువత ఎలాంటి వ్యసనాలకు బానిసలు కావద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.శైలజ, గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపాల్ పి.నాగేందర్ రావు, కుకాస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ నాగ శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్ ఏలూరి రాజయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఐపిఎస్ విద్యార్థులు



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలికల రగ్బీ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన అక్షిత్ రెడ్డి, వశీకర్, హర్షవర్ధన్, వర్షిత్‌లు చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఇండియన్ పబ్లిక్ పాఠవాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ క్రిష్ణప్రియ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, ఫిబ్రవరి 3 నుంచి 4 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి పెద్దపల్లి జిల్లాకు, ఐపిఎస్ పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

### స్పెషల్ ఆఫీసర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిటిసి

ముత్తారం, ప్రభాతవార్త.



సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్‌గా సాముద్దీన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు శనివారం స్పెషల్ ఆఫీసర్ సాముద్దీన్‌ను అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ గీతారాణి బాలాజీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఎంపిటిసితోపాటు మాజీ వార్డు సభ్యులు ఆకోజు అశోక్ ఉన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలి

– పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

– ఈదునూరి ప్రేమ్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలని విద్యార్థి నాయకుడు ఈదునూరి ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, రియంబర్స్ మెంట్‌పై ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న ఊసే లేదని, విద్యార్థి లోకాన్ని పూర్తిగా విస్మరించిందని, ఈ సంవత్సరం అకాడమిక్ ఇయర్ పూర్తి కావస్తుందని, విద్యార్థుల యొక్క సర్టిఫికేట్స్ యాజమాన్యాలు దగ్గర పెట్టుకొని విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంటనే స్కాలర్ షిప్స్, రియంబర్స్‌మెంట్ విడుదలపై ఆలోచించాలని రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించిన ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకే వచ్చే విధంగా చట్టం చేయాలని, తద్వారా ప్రభుత్వ విద్యా రంగం మార్పు వస్తుందని విద్యార్థి నాయకుడు ఈదునూరి ప్రేమ్ అన్నారు.

## మహిళల భద్రతే పోలీసుల కర్తవ్యం

– స్కూల్, కాలేజీ సమయాలలో మఫ్టీలో ప్రత్యేక పోలీసుల నిఘా

– సిఐ ఆర్.కృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డిసిపి ఐపిఎస్ చేతన ఆదేశాల మేరకు శనివారం ట్రినిటి డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, షీ టీంల గురించి అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం బయో మెట్రిక్ ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల పట్ల వివరించి, విద్యార్థులను జాగృతి పరిచారు. అదేవిధంగా ఎవరైనా రైల్వే స్టేషన్‌లో గానీ, బస్ స్టేషన్‌లో గానీ పోకిరీలు వేధించే ప్రయత్నం చేస్తే వెంటనే పోలీస్ స్టేషన్, షీటీంకు ఫోన్ చేయాలని, విద్యార్థులకు సంబంధిత అధికారుల ఫోన్ నెంబర్లు, పెద్దపల్లి షీటీంను సంప్రదించవచ్చని తెలిపారు. అదేవిధంగా ఎవరైతే ఫోన్ చేస్తారో వారి వివరాలు గోప్యంగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ వెంట ఎస్ఐ బి.మల్లేష్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ బ్యాగ్‌లు వాడకం ఆరోగ్యానికి హానికరం

మండల తహసీల్దార్ రమేష్

గంగాధర,ప్రభాతవార్త.



విషపూరిత రసాయనాలతో తయారు చేసిన ప్లాస్టిక్ కు నిషేదించాలని ఆరోగ్య రిత్య శ్రేయస్కరం కాదని మండల తహసీల్దార్ గట్ల రమేష్ బాబు అన్నారు. గంగాధరం మండలం మధురానగర్ గ్రామ పంచాయితీ పరిధీలోని పలు దుకాణాల వద్ద శుక్రవారం కరపత్రాన్ని మండల అభివృద్ధి అధికారి మహోత్ర కలిసి ఆవిస్కరించి పంపిణి చేయించారు. గ్రామంలోని పలు వ్యాపారస్తులకు ప్లాస్టిక్ వాడకంనిషేదంపై అవగాహన కల్పించారు. వాటి ద్వారా కలిగే అనర్థాల గురించి చర్చించారు. ప్రజలు ప్లాస్టిక్ ను వాడడం వల్ల తీవ్ర ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాటిద్వారా,గాలి,నీరు,మట్టి కలుషితం అవు తుందని అన్నారు.రాష్ట్రంలో ప్రత్యేక అధికారులలో బాగంగా మధురానగర్ ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్నారు.

## క్రిసెంట్ హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండలంలోని ఇప్పలపల్లి,పెగడపల్లి గ్రామాలలో గల క్రిసెంట్ హైస్కూల్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థినీ విద్యార్థులచే రెడ్డి ఫంక్షన్ హాల్లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు.దాదాపుగా 150 రకాల వంటకాలు స్వయంగా తయారు చేసి అబ్బురపరిచారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల అధిక సంఖ్యలో హాజరై తమ పిల్లల దగ్గర డబ్బులు చెల్లించి తినడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని వారన్నారు.అలాగే క్రిసెంట్ స్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులకు రకరకాల ఆటలు,పాటలు, గేమ్స్, టూరిజం, అలాగే వంటకాలు ఎలా తయారు చేయాలో నేర్పుతున్నారని విద్యార్థుల యొక్క, తల్లిదండ్రులు క్రిసెంట్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రిసెంట్ అధినేత సయ్యద్ వహజాతుల్లా ఆయాజ్ హాజరై తను మాట్లాడుతూ విద్యార్థులను అన్ని విధాల నైపుణ్యాలతో అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ మర్రి సంగీత మహేందర్,పెగడపల్లి మాజీ సర్పంచి ఆరెల్లి సుజాత రమేష్,కాల్వశ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,సొసైటీ వైస్ చైర్మన్ కామెడీ సంధ్యా వెంకటరెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, సదానందం, సొసైటీ డైరెక్టర్ ముస్కు శ్రీనివాస్,ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నసీర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ ఎలైట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపలి ఎలైట్ ఆధ్వర్యంలో కరీంనగర్ దీప్తి స్కిన్ ఆసుపత్రి డాక్టర్ సిహెచ్.దీప్తి ప్రసాద్, డాక్టర్ రాజశేఖర్ సహకారంతో హనుమంతునిపేట గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డాక్టర్ సిహెచ్.దీప్తి ప్రసాద్ స్కిన్ స్పెషలిస్ట్ విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందించారు. ఇదే శిబిరంలో డాక్టర్ రాజశేఖర్ పిల్లల స్పెషలిస్ట్ పిల్లలందరికీ ఉచితంగా పరీక్షలతోపాటు అవసరమైన మందులు అందించారు. మొత్తం 150 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌సి అశోక్ కుమార్, జెడ్‌సి సంపత్ రావు, ప్రెసిడెంట్ బిక్షపతిలు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులకు కృతజ్ఞతలటు తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ అతిఫ్, కంకటి శ్రీనివాస్, మేడగోని శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథం, చంద్రకళ, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరె కులస్థులకు ఓబిసి సర్టిఫికేట్ ఇవ్వాలి

-- జిల్లా ఉపాధ్యక్షులు సాంబమూర్తి

ఓదెల, ప్రభాత వార్త:



ఆరె కులస్థులకు ఓబిసి సర్టిఫికేట్ ఇవ్వాలని జిల్లా ఉపాధ్యక్షులు సాంబ మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కులస్థులు ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య ఓబిసి సర్టిఫికేట్ ఆరె కులస్థులకు ఓబిసి సర్టిఫికేట్ లేకపోవడంతో ఎంతో మంది విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు రాక అవకాశం కోల్పోతున్నామని, ఓబిసి సర్టిఫికేట్ సమస్య కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉందని, దాని సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి హైదరాబాద్‌లో రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని, పెద్దపల్లి జిల్లా నుండి తరలివెళ్ళామని ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొని ఓబిసి సర్టిఫికేట్ ఇప్పించడానికి కృషి చేస్తారన్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యాశాఖ అధికారులతో సమీక్షా

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని కల్లూర్‌రోడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎమె ్మల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి సమ స్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు కావాల్సి న మౌళిక సదుపాయాల కల్పన, మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారం అందేలా చూడాలన్నారు. పాఠశాలల్లో సమస్యలు తలెత్తితే తమ దృష్టి కి తీసుకురావాలని, కోరుట్ల నియోజకవర్గంలో విద్యారంగానికి పెద్దపీట చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్, ఎంపీపీ తోట నారాయణలతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు లిస్టు అవకతవకలు సరి చేయాలి

– బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి



చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి మండలంలోని అనేక గ్రామాల్లో ఓటర్ లిస్టులు తప్పుల తడకలుగా ఉన్నాయని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఓటర్ జాబితాలు వాస్తవానికి ప్రతిబింబంలా ఉండేలా చూడాలని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మండల తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎన్నో ఏళ్ల క్రింద చనిపోయిన వారి పేర్లు ఓటర్ లిస్టులో అలాగే కొనసాగుతున్నాయని అన్నారు. బిఎల్ఒలు క్షేత్ర స్థాయిలో పర్యటించి సరిచేయాలని అన్నారు. వేరే గ్రామంలో నివాసం ఉంటూ అక్కడ ఓటర్‌గా నమోదు చేయించుకున్న వారి పేర్లు వివాహం ద్వారా ఇతర గ్రామాలకు వలస వేళ్లి అక్కడ ఓటర్‌గా నమోదైన వారి పేర్లు కూడా ఓటర్ లిస్టులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టుగౌడ్, ఒబిసి మోర్చా అద్యక్షులు పెద్ది వీరేశం, సింగసాని రవి, మేకల రాములు, దుర్మట్ల గంగరాజు, గుండే వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఈటీఏ క్యాలేండర్ ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్, టీచర్స్ అసోసియేషన్ కోరుట్ల 2024క్యాలేండర్, డైరీలను స్థానిక ఎమె ్మల్యే కార్యాలయంలో ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, యూనియన్ అధ్యక్షుడు మేడి కిషన్, నాయకులు కాంతారావు, బొడ్డు ఆంజనేయులు, రుద్ర మాణిక్యం, గడ్డం ప్రసాద్, సత్యనారాయణమూర్తి, నైమొద్దీన్, శ్రీనివాస్, శంకర్, వాజిద్, రవీందర్, వెంకటేశ్వర్లు, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

– ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలి

– కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





వేములవాడ, ప్రభాతవార్త.

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్‌లో శనివారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగస్వామ్యం కావాలని అన్నారు. గత ఎన్నికల్లో తన గెలుపు కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరిని చూశానని, అందర్నీ కడుపులో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. ప్రజల ఆశీర్వాదం వల్ల మన ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అందరం కలిసికట్టుగా పని చేద్దామని అన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో వేములవాడ నియోజక వర్గ సత్తా చాటి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని అన్నారు. ఏ ఎన్నిక జరిగిన అందరూ కలిసి కట్టుగా పని చేస్తూ ముందుకు పోదామని అన్నారు. వేములవాడ నియోజక వర్గంతోపాటు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన విటిడిఎ సమావేశం నిర్వహించినట్లు గుర్తు చేశారు. నా గెలుపులో భాగస్వామ్యమైన ప్రతి కార్యకర్తకు రుణ పడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, జిల్లా నాయకులు చంద్రశేఖర్, పార్టీ నాయకులు తూము మధు, గణేష్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## ఐదో రోజు అలరించిన త్యాగరాజ స్వామి ఉత్సవాలు

వేములవాడ, ప్రభాతవార్త.




వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఐదవ రోజు త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు వైభవంగా కొన సాగుతున్నాయి. శాస్త్రీయ కచేరి, హరికథ, తబలా, సోలోక చేరి, శిరానిక నాటిక ప్రదర్శన అందర్నీ ఆకట్టుకున్నాయి. నెదర్లాండ్ దేశానికి చెందిన సద్గురు ఈషా ఫౌండేషన్ సభ్యురాలు సుసాన్ సమాధాని వేములవాడలోని త్యాగరాజస్వామి ఉత్సవాలను శనివారం తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత భూభాగంలో నెలసారం కొల్పోతున్నామని, ఈ విషయాన్ని ప్రజలు గ్రహించలేకపోతున్నారని తెలిపారు. ఇప్పుడే నేలను రక్షిస్తే భవిష్యత్ తరాలకు బిడ్డలకు అన్న బిక్ష అందించిన వారిమి అవుతామని పేర్కొన్నారు. భూమిని రక్షించడం సారాన్ని పరిరక్షించడం అందరి బాధ్యతని తెలిపారు. త్యాగరాజస్వామి ఉత్సవాలలో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల దీవెనతోనే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రజల దీవెనతోనే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవా చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శనివారం రాత్రి కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. వేములవాడ ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారి గ్రామానికి విచ్చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన విజయానికి అహర్నిషలు కృషి చేసిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంతటి గొప్ప విజయాన్ని కట్టబెట్టిన మీకు రుణ పడి ఉంటానని అన్నారు. మీరు ఓటు వేసి నన్ను ఆశీర్వదిస్తే ప్రభుత్వ పెద్దలు తనకు ప్రభుత విప్‌గా మరో మెట్టెక్కించారని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో మీకు చెప్పినట్టుగానే మీ ఇంట్లో ఒకడిగా ఉంటానని మీ కష్ట సుఖాల్లో పాల్పంచుకుంటానన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మొదటగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి వచ్చిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల వరకు అమలు చేశామని అన్నారు. త్వరలోనే మహిళలకు 500లకు వంట గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, నాయకులు దొంగరి భూమయ్య, మల్లారపు రాజయ్య, సంటి ప్రసాద్, ఈసరి శ్రీనివాస్, నాంపల్లి, గొర్రె నందు, పులి సత్యం, నేతికుంట జలపతి, బొజ్జ మల్లేశం తదితరులున్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలి

– రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ

– ప్రత్యేకాధికారులతో గ్రామ పంచాయతీల పాలన అంశంపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్






పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రత్యేకాధికారుల పాలనలో మన గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, రాబోయే వేసవి కాలంలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులు ఎదురవ్వకుండా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం మంత్రి సీతక్క ప్రత్యేకాధి కారులచే గ్రామ పంచాయతీ పాలన నిర్వహణపై పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీ క్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినందున మళ్లీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేకాధికారులతో పాలన సాగించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి ప్రత్యేకాధికారులను నియమించాలని మంత్రి అన్నారు. ప్రత్యేకాధికారులుగా నియమితులైన వారికి గ్రామంపై సంపూర్ణ బాధ్యతలు, హక్కులుంటాయని అన్నారు. ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకాధికారులు తాగునీటి సరఫరాపై దృష్టిసారించాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందింపఎలా మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకకం కింద అధిక మొత్తంలో కూలీలకు పని దొరికేలా చూడాలని సూచించారు. అనంతరం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడారు. తదనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రత్యేకాధికారులు గ్రామాలలో బాధ్యతలు తీసుకున్న అధికారుల నివేదిక సమర్పించాలని మండల పంచాయతీ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను, గ్రామాలలో మహిళలు, యువత, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పకడ్బందీగా నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటికి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన ప్రణాళికలు తయారు చేసుకోవాలని, అవసరమైన చోట నీటిసరఫరా పనులు చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జడ్పి సిఈవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# లాడ్జీలలో నిబంధనలు పాటించాలి

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలోని లాడ్జీలలో నిబంధనలు పాటించాలని వేములవాడ పట్టణ సిఐ కరుణాకర్ అన్నారు. పట్టణంలోని ప్రైవేట్ వసతి గదులలో శనివారం పోలీసులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి లాడ్జీ ముందు సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వసతి గదులు అద్దెకు ఇచ్చేటప్పుడు ఆధార్ కార్డులు తీసుకోవాలని పేర్కొన్నారు. శివరాత్రి జాతరకు లక్షణాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. లాడ్జీ నిర్వహకులు రికార్డులు మెయింటెన్స్ చేయాలన్నారు. ఈ తనిఖీల్లో వేములవాడ రూరల్ సిఐ కృష్ణ ప్రసాద్, చందుర్తి సిఐ కిరణ్, వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# హత్యలకు అరాచకాలకు కేరాఫ్ పుట్ట మధు

**హత్యా రాజకీయాలు చేసే జడ్పీ చైర్మన్‌కు గన్‌మెన్లు అవసరమా ?**

**డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్**

మంథని - ప్రభాతవార్త

ప్రశాంతంగా ఉన్న మంథని నియోజకవర్గంలో అలజడి సృష్టించే విధంగా హత్యా రాజకీయాలు గత పది సంవత్సరాలు చేసిన జడ్పీ చైర్మన్ పుట్ట మధు నేడు తనను కాంగ్రెస్ వారు హత్య చేయటానికి చూస్తున్నారని అనటం హస్యాస్పదమని డిసిసి అదికార ప్రతినిధి మంథని డివిజన్ మీడియా కన్వీనర్ ఇనుముల సతీష్ అన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఎంపిపి కొండా శంకర్, కౌన్సిలర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా మంథని నియోజకవర్గంలో హత్యా రాజకీయాలు గుండాగిరి దౌర్జన్యం చేస్తూ ప్రజలను ప్రతిపక్ష నాయకులను భయభ్రాంతులకు గురిచేసి జడ్పీచైర్మన్ పుట్ట మధు కోట్లల్లో ఆస్థులు కూడబెట్టుకున్నాడని అ క్రమంగా భూములు సేకరించి అడ్డువచ్చిన హతమారుస్తూ కుట్ర రాజకీయాలుచేసిన వ్యక్తికి నేడు ప్రాణ భయం రావటం శోచనీయమన్నారు. నియోజకవర్గంలో ఎంతో మంది ఎస్సీలు, బిసిలు హత్య చేయించిన చరిత్ర పుట్ట మదుకు ఉందన్నారు. పట్టపగలు న్యాయవాద దంపతులను చంపించింది ఎవరో నియోజకవర్గం ప్రజలకు తెలుసునని ఆయన అన్నారు. న్యాయవాద దంపతుల హత్య కేసులో జైలుకు వెళ్లింది జడ్పీ చైర్మన్ మేనల్లుడు కాడా అన్నారు. ఈ జంట హత్యలో జడ్పీ చైర్మన్ హస్తం లేదా అని ఆయన ప్రశ్నించాడు. నమ్మిన వారిని మోసం చేయటం పుట్టకు వెన్నతోపెట్టిన విద్య అన్నారు. నమ్మిన వారిని వెన్నుపోటు పొడిచే విద్యను తన దగ్గర నేర్చుకున్న బిఆర్ఎస్ నాయకులు నేడు కాంగ్రెస్ పార్టీలోకి చేరి వారికి పదవీగండం తీసుకవచ్చారన్నారు. హత్యా రాజకీయాలు చేసే వ్యక్తికి గన్‌మెన్లు ఉండాలిస్సిన అవసరం ఎముందన్నారు. జడ్పీటీసీల విశ్వాసం కోల్పోయిన చైర్మన్‌పైన అవిశ్వాసం పెడితే తప్పేంటన్నారు. ఆనాడు తమ నాయకుడు శ్రీధర్‌బాబుకు వెన్నుపోటు పొడిచిన విషయం గుర్తులేదా అని అన్నారు. మంథనిలో జరిగిన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పుట్ట మధు మాటాల్లడిన మాటలన్ని అబద్దాలేనని వాటిని కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా మంథని మున్సిపల్



చైర్‌పర్సన్‌పైన విశ్వాసం కోల్పోయిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు స్వచ్ఛంధంగా కాంగ్రెస్ పార్టీలో చేరి మున్సిపల్ చైర్‌పర్సన్‌పైన అవిశ్వాసం తీర్మాణం పెట్టారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో రాక్షస పాలన అంతమైందని ప్రజలుసంతోషంగా ఉన్నారని ప్రజల సంతోషాన్ని చూసి భరించలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. ఎంపిపి కొండ శంకర్ మాట్లాడుతూ తమ నాయకుడు మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీ ఎన్నికల్లో వందకోట్లు ఖర్చుచేసి గెలిచాడని జడ్పీ చైర్మన్ అనటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టింది ఎవరో ప్రజలకు తెలుసు అని అన్నారు. ప్రజాప్రతినిధులు డబ్బులకు అమ్ముడు పోయారని చెప్పటం జడ్పీచైర్మన్ అవివేకానికి నిదర్శనమన్నారు. జడ్పీచైర్మన్‌పైన విశ్వాసం కోల్పోయిన తమలాంటి ప్రజాప్రతినిధులు చదువుకున్న వ్యక్తి ఉన్నత విలువలతో కూడిన వ్యక్తి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరామన్నారు. జడ్పీచైర్మన్ సతీమణి మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ల విశ్వాసం పొందలేకపోయారని అందుచేత వారు అవిశ్వాసం పెట్టారన్నారు. ఇప్పటికైన జడ్పీచైర్మన్ తన పద్దతిని మార్చుకోవాలని తనను నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేసేవిధంగా చూడాలన్నారు. మరోసారి తమ నాయకునిపైన తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు సీపతి బానయ్య, వికె రవి, చొప్పకట్ల హన్మంతరావు పాల్గొన్నారు.

# మంథని వార్త

## సాంస్కృతిక కళావైభవాన్ని చాటుదాం

**కొండేల మారుతి**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మారుమూల ప్రాంత మంథని నియోజకవర్గంలో సాంస్కృతిక వైభవాన్ని నిరంతరం చాటిచెప్పే విధంగా కార్యక్రమాలను రూపొందించుకునేందుకు గౌతమి కళారవళి కళాకారుల సభ్యత్వ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని నిర్వాహకులు కొండేల మారుతి తెలిపారు. శనివారం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక వైభవోపేతంగా ఘంటశాల జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. విభిన్న శాఖలకు చెందిన కళాకారుల ప్రతిభను బహిర్గతం చేస్తామన్నారు. సాంస్కృతిక రంగ పిపాసులు అభిమానులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చునని అన్నారు. బస్టాండ్ ఎదురుగా ఉన్న మంథని విద్యార్థి యువత కార్యాలయంలో లేదా 9347590795 నంబర్ ద్వార సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌతమి కళా రవళి కార్యక్రమ నిర్వాహకులు గాయకులు సర్వే చిన్నబాపు, మల్గోజు నరేందర్ పాల్గొన్నారు.

# మద్దుట్లలో పశు వైద్య శిబిరంలో రైతులకు అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:



జాతీయ సేవా పథకంలో భాగంగా నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పివి నరసింహా రావు తెలంగాణ పశు వైద్య కళాశాల కోరుట్ల అసోసియేట్ డాక్టర్ మధుసూదన్ రావు కోరారు. శనివారం మల్యాల మండలం మద్దట్లలో జిల్లా పశు సమర్ధక శాఖ సహకారంతో నిర్వహించిన పశు వైద్య శిబిరం ప్రారంభించిన అనంతరం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... వైద్య శిబిరాలలో పశువులకు అందించే మందులు, శస్త్ర చికిత్సలైన గర్భకోశ చికిత్సలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గర్భధారణ గర్భకోశ సంబంధిత వ్యాధుల పట్ల రైతులు అవగాహన చెంది ఉండాలని, అంతేకాకుండా ఖనిజ, లవన మిశ్రమాల జీవ సంహరాల పంపిణీ వంటి పై రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ కళాశాల అధ్యాపక బృందం వైద్యులు శ్రీదేవి, జగన్‌మోహన్ రెడ్డి, రాజేశ్వరి, అనిత, రామన్నపేట పశువైద్యాధికారి రాజ్ కుమార్, సాగర్ తో పాటు నూకపల్లి సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు, మండల ఉపాధ్యక్షులు పోతాను రవి, డైరీ అధ్యక్షులు భూమయ్య, పవన్ రావు, కారోబార్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి మెప్మా ఆర్‌పి ఉద్యోగస్తుల వినతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసం ఇందిరాభవన్‌లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆర్‌పి ఉద్యోగస్తులకు 2023 జూన్ నుండి సెప్టెంబర్ వరకు నాలుగువేల చొప్పున 2023 అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇప్పించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఈ అంశాన్ని ప్రభుత్వం చర్చిస్తానని పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఇప్పించేలా కృషి చేస్తానన్నారు.

## జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెట్స్ పోటీలకు బండపల్లి యువకుడి ఎంపిక

చందుర్తి, ప్రభాతవార్త.



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గచ్చిబౌలీ స్టేడియంలో ఈ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెట్స్ పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన గడ్డం మునీందర్ రెడ్డి ఎంపికయ్యారు. డిసెంబర్ 30, 31వ తేదీలో విశేష పత్రిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ పోటీలకు ఎంపిక చేశారు. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి బండపల్లి గ్రామానికి చెందిన గడ్డం మునీందర్‌రెడ్డి మాస్టర్ అథ్లెట్స్ పోటీలకు ఎంపిక కాగా, చందుర్తి మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు మునీందర్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా మునీందర్ రెడ్డి మాట్లాడుతూ తాను మాస్టర్ అథ్లెట్స్ పోటీల్లో ఇప్పటికే చాలా పథకాలు అందుకోవడం జరిగిందని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం ఇప్పించాలని వినతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రానున్న పార్లమెంట్ ఎన్నికల బరిలో రామగుండం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, లీగల్ సెల్ చైర్మన్ అయిన తనకు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా టికెట్ ఇప్పించాలని రామగుండం ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు కొప్పుల శంకర్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కాల్వ లింగస్వామి, రామగుండం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాయమల్లు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాయిని ఓదెలు యాదవ్, గుంపుల తిరుపతి యాదవ్, సీనియర్ నాయకులు బొమ్మక శైలజ రాజేష్, చుక్కల శ్రీను, బూర్ల శ్రీనివాస్ తదితరులున్నారు.



## దేశవ్యాప్త సమ్మెలో భవన కార్మికులు పాల్గొనాలి

**- సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్**

మంథని - ప్రభాతవార్త



ఈనెల 16న దేశవ్యాప్తంగా జరుపతలపెట్టిన భవన కార్మికుల సమ్మెను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్ పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ హేమలతకు వారు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్లడుతూ భవన కార్మికుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని అంతరాష్ట్ర భవనకార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్మికులు ప్రమాద మరణానికి రూ. 10లక్షలు, సహజ మరణానికి రూ. 5లక్షలు, వివాహ కానుక రూ. 1లక్ష ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే లబ్దిదారులకు ఇవ్వాలని వలస కార్మికులను గుర్తించి వారికి లేబర్ కార్డులు ఇవ్వాలని వేల్ఫేర్ బోర్డులో పేరు నమోదుకు రేషన్ కార్డు తపస్పని సరి అనే నిబందనలను తొలగించాలన్నారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గడ్డం కిరణ్, ఊట్ల శ్రీనివాస్, మారుతి, బాపు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య భవన సముదాయ నిర్మాణ పనుల అడ్డగింత

### గిరిజన కుటుంబాలతో మాట్లాడిన ఆర్డీఓ అలివేలు

### ప్రత్యామ్నాయం చూపితేనే అంగీకరిస్తామన్న గిరిజనులు



*గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఏకలవ్య ఆదర్శ పాఠశాల భవన సముదాయ నిర్మాణ పనుల వ్యవహారం మరోమారు వివాదాస్పదమైంది. పాఠశాల భవన సముదాయ నిర్మాణం కొరకు భూసేకరణ ప్రారంభించినవాటి నుండి మొదలైన ఈ వివాదం అధికారులకు తలనొప్పిగా మారింది. గత అనేక సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడంపై అక్కడి గిరిజన కుటుంబాలు అనేక సందర్భాల్లో ఆందోళనకు దిగాయి. ఈ వ్యవహారంపై కోర్టులను ఆశ్రయించిన క్రమంలో కోర్టు తీర్పులు కూడా ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చాయని చెప్పిన అధికారులు స్థలానికి హద్దులు నిర్ధారించి సంబంధిత శాఖ అధికారులకు అప్పగించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ స్థలంలో భవన సముదాయ నిర్మాణం కొరకు అప్పటి మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ల చేతుల మీదుగా శంఖుస్థాపన కూడా చేసారు. ఆ సమయంలో కూడా గిరిజన కుటుంబాలు అధికారులతో, ప్రజాప్రతినిధులతో గొడవకు దిగాయి. ఆ తర్వాత భవన సముదాయ నిర్మాణానికి రూ.35 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వం టెండర్లు పిలవగా గ్లోబల్ ఇన్‌ఫ్రా కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఈ పనుల బాధ్యతను తీసుకుంది. ఈ క్రమంలో వారం రోజుల క్రితం కంపెనీ ప్రతినిధులు నిర్మాణ పనులు ప్రారంభించే దిశగా సైట్‌కు చేరుకోగా నిర్మాణ పనులు చేపట్టేందుకు గిరిజనులు అభ్యంతరం చెప్పారు. తిరిగి ఈనెల 2న కూడా కాంట్రాక్ట్ కంపెనీవారు భూమి చదను చేయించేందుకు యంత్రాలతో సైట్‌కు వెళ్లిన క్రమంలో వారిని గిరిజనులు అడ్డుకున్నారు. దీంతో శనివారం స్థానిక తహసిల్దార్ అశోక్‌కుమార్, డిటి కోమలలు పోలీసులను వెంట పెట్టుకొని సైట్ వద్దకు వెళ్లి గిరిజనులతో మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేసారు. ఈ లోగా ఆర్డీఓ అలివేలు కూడా అక్కడికి చేరుకొని గిరిజన కుటుంబాలతో మాట్లాడారు. అభివృద్ది పనులకు ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగిందని, పనులను అడ్డుకోవడం సరికాదని వారిని వారించే ప్రయత్నం చేసారు. ఈ భూమికి ప్రత్యామ్నాయంగా వేరే చోట తమకు భూములు కేటాయిస్తేనే తాము ఇక్కడ నిర్మాణాలకు అంగీకరిస్తామని, లేకుంటే తమ ప్రాణాలు తీసుకోవడానికైనా సిద్దంగా ఉన్నామని ఆర్డీఓను వేడుకున్నారు. మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్‌కు కూడా తమ గోడు వెళ్లబోసుకోగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో సీన్ కలక్టరేట్‌కు మారింది. కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులు, ఏకలవ్య అధికారులు, తహసిల్దార్‌ను కలక్టరేట్‌కు రమ్మని చెప్పి ఆర్డీఓ వెళ్లిపోయారు. గిరిజన కుటుంబాల వారు తాము కూడా కలక్టరేట్‌కు వస్తామని మానుకోట వెళ్లారు. అయితే శనివారం జిల్లా కలెక్టర్ బిజీగా ఉండడంతో వీరంతా ఆయనను కలవలేకపోయినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారు మాత్రం సోమవారం నుండి తమ పనులు ప్రారంభిస్తామని, ఇప్పటికే ఆలసయం అయిందని చెప్పడం గమనార్హం.

# చిలకలగుట్ట వెంకన్న జాతర పునరుద్ధరణపై దృష్టి

*గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*



మండలంలోని బొల్లెపెల్లి-రాజనపల్లి రహదారి పక్కన ఉన్న చిలకలగుట్టపై వెలిసిన వేంకటేశ్వరస్వామి జాతరకు పూర్వ వైభవం తెచ్చే దిశగా చర్యలకు ఉపక్రమిస్తున్నారు. స్వయంభూగా వెలిసిన వేంకటేశ్వరస్వామికి గతంలో నిత్య పూజలు జరిగేవని, భక్తులు కూడా పెద్దెత్తున వెళ్లి స్వామిని దర్శించుకునేవారని, ఆ తర్వాత క్రమంగా అది నిరాదరణకు గురైందని ఈ ప్రాంతవాసులు చెపుతున్నారు. మండలంలోని బొల్లెపెల్లి, రాజనపల్లి, నాయకపల్లి గ్రామాల సరిహద్దుపై ఉన్న గుట్ట మీద ఒక సొరంగంలో స్వామివారు వెలిసినట్లుగా ఈ ప్రాంత వాసులు చెపుతున్నారు. నాయకపల్లి గ్రామానికి చెందిన పానకాలస్వామి అనే పూజారి వేంకటేశ్వరస్వామికి దాదాపు 25 సంవత్సరాలు నిత్య పూజలు నిర్వహించారని, అతను మృతి చెందిన తర్వాత పూజలు నిలిచిపోగా అప్పటి నుండి భక్తులు ఎక్కువగా గుట్టపైకి వెళ్లడంలేదని తెలిసింది. ఈ క్రమంలో చిలకలగుట్ట వేంకటేశ్వరస్వామి జాతరకు ఈ మూడు గ్రామాల ప్రజల సహకారంతో పూర్వ వైభవం తేవాలనే సంకల్పంతో పూజారి గోవర్ధనం పానకాలస్వామి తనయుడు, అర్చక వృత్తిరీత్యా హైదారాబాద్‌లో ఉంటున్న మురళీధరస్వామి ముందుకొస్తున్నట్లు తెలిసింది. ఇందుకు వచ్చే శ్రావణ మాసంలో ముహూర్తం ఖరారు చేయనున్నట్లు తెలిసింది. ఈమేరకు శనివారం నాయకపల్లి గ్రామస్తులతో కలిసి స్వామివారు వెలసిన చిలకలగుట్ట వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మురళీధరస్వామి మాట్లాడుతూ స్వయంభూగా వేంకటేశ్వరస్వామి వెలిసిన ఈ గుట్ట మీద తిరిగి పూజలు ప్రారంభించేందుకు చేసే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ఒకప్పుడు నిత్యపూజలతో కళకళలాడిన ఈ ప్రాంత చరిత్ర కాలగర్భంలో కలిసిపోకుండా చూడలన్న తపనతోనే ఈ కార్యానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. త్వరలో గ్రామస్తులతో సమావేశమై అవసరమైతే టిటిడి, ఎండోమెంట్ వారి సహకారం కూడా తీసుకొని జాతర అభివృద్దికి కృషి చేస్తామన్నారు. వచ్చే శ్రావణమాసంలో నాలుగు వారాలు కూడా బ్రహ్మోత్సవాలు, జాతర నిర్వహిస్తామని తెలిపారు.

# పార్కింగ్ ప్లేస్‌గా ఆసుపత్రి ప్రాంగణం

*గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*



గూడూరులోని ప్రభుత్వ దవాఖానా ప్రాంగణం క్రమంగా వాహనాల పార్కింగ్ ప్లేస్‌గా మారుతోంది. స్థానిక సిహెచ్‌సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హోమియో డిస్పెన్సరీ ముందు ఉన్న ఖాళీ స్థలంలో వాహనదారులు తమ వాహనాలను దర్జాగా పార్కింగ్ చేసి వెళుతున్నారు. సిహెచ్‌సి భవనానికి ముందు వైపు ఉన్న ఖాళీ స్థలంలో కూడా ప్రయాణాలకు బస్సుల్లో వెళ్లేవారు తమ వాహనాలను పార్క్ చేసి పోతున్నారు. పార్క్ చేసిన వాహనాల నుండి పెట్రోల్ దొంగిలించిన సంఘటనలు బయటకొచ్చిన విషయం కూడా తెలిసిందే. బస్టాండ్ దగ్గరగా ఈ ఆసుపత్రి ఉండడంతో బస్సుల్లో వెళ్లే వారితో పాటు స్థానికంగా వివిధ పనుల కొరకు వచ్చివారు కూడా తమ వాహనాలను ఆసుపత్రి ప్రాంగణంలో పెట్టి వెళ్లి పనులు చూసుకుంటున్నారు. ప్రధానంగా హోమియో డిస్పెన్సరీ ముందు ఉన్న ఖాళీ స్థలంలో గత సంవత్సరం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు కొన్ని ఔషధ మొక్కలు నాటి పెంచుతున్నారు. ఈ ప్రాంగణం చుట్టు పెన్సింగ్ లేదా ప్రహరీ లేకపోవడంతో మొక్కల రక్షణ కొరకు కొన్ని రోజులు తాత్కాలికంగా చుట్టు తాడు కట్టి పెట్టారు. ఇప్పుడు అది కూడా లేకుండా పోయింది. ఎవరు అభ్యంతరం చెప్పకపోవడంతో వాహనదారులు ఈ స్థలంలో తమ వాహనాలు పార్క్ చేసి వెళుతున్నారు. దీని వల్ల ఆసుపత్రికి వచ్చే వారు, వైద్యులు, సిబ్బంది తమ వాహనాలను పార్కింగ్‌కు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉంది. ఆసుపత్రివర్గాలు దీనిని నివారించాల్సిన అవసరం ఉందని, ఇది పూర్తిగా పార్కింగ్ ప్లేస్‌గా వాహనదారులు మార్చుకోకముందే చర్యలు తీసుకోవాలని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




# బిఆర్ఎస్ వార్డు సభ్యులకు సన్మానం

*గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*



గూడూరు మేజర్ గ్రామపంచాయతిలో తమ పదవీకాలం పూర్తి చేసుకున్న బిఆర్ఎస్ వార్డు సభ్యులకు ఆ పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో శనివారం ఘన సన్మానం చేసారు. ఈమేరకు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ వేడుక నిర్వహించారు. గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని 1, 2వ వార్డు సభ్యులుగా కొనసాగి ఈనెల 1తో తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న మాలోతు పద్మరాజారాం, దోమ రాణిసారయ్యలను పట్టణ కమిటీ అధ్యక్షుడు బీదురు వెంకన్న ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్‌తో పాటు నాయకులు వాంకుడోతు కటార్‌సింగ్, కాల్సాని వేణుమాధవరెడ్డి, ఎదునూరు వెంకన్న, బోడ ఎల్లయ్య, శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



*గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

మండలంలోని నాయకపల్లి గ్రామానికి చెందిన సువర్ణపు రజిత ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను శనివారం బిఎస్‌పి నాయకులు పరామర్శించారు. రజిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, పార్లమెంట్ ఇంచార్జి రవీందర్‌నాయక్, జిల్లా ఇంచార్జి దార ప్రసాద్‌రావుతో పాటు ఉపేందర్, దయానంద్, శ్రీను, భిక్షం పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

*కేసముద్రంరూరల్, ఫిబ్రవరి3, ప్రభాతవార్త*

మండలంలోని అర్పణపల్లి గ్రామానికి చెందిన చిన్నవెంకన్న పెగు క్యాన్సర్‌తో మరణించగా విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ బాధ్యులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్యగౌడ్ శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారికి ఒక క్వింటా బియ్యంతో పాటు నెలకు సరిపడా సరుకులను అందజేశారు. వెంకన్న పిల్లలకు విద్యాభ్యాసంలో ఎటువంటి అవసరం ఉన్నా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గందసిరి వెంకన్న, కెజికెఎస్ మండల అధ్యక్షుడు బబ్బూరి ఉప్పలయ్య, గోపా సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీ హబ్‌కు ఉత్తమ అవార్డు దక్కడం హర్షణీయం

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త :** ఉత్తమ, పారదర్శకమైన సేవలు అందించినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్ రాష్ట్రంలోనే ఉత్తమ సేవల విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం హర్షణీయమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. 2023 సంవత్సరంలో మొత్తం 79,365 మంది రోగులకు 2,54,410 వైద్య పరీక్షలు చేసినందుకు ఉత్తమ సేవల విభాగంలో రాజన్న సిరిసిల్ల టీ హబ్ ప్రథమ స్థానం పొందగా జనవరి 26న టీ హబ్ కో ఆర్డినేటర్ రాంప్రసాద్ మెమోంటో స్వీకరించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల టీ హబ్ సిబ్బంది శనివారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టీ హబ్‌కు రాష్ట్రంలోనే ప్రథమ స్థానం రావడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో సిబ్బంది విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు



డాక్టర్ సంతోష్‌కుమార్, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మురళీధర్‌రావు, వైద్యులు డాక్టర్ మనీష్, విమల, శ్వేత, క్రాంతి, కో ఆర్డినేటర్ రాంప్రసాద్, సిబ్బంది హరిక, జనార్ధన్, సత్యనారాయణ, శ్వేత, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సేవలో మాజీ మంత్రి మల్లారెడ్డి

**- ఆలయంలో గన్ తో గన్‌మెన్ హల్‌చల్**





**మల్యాల (జగిత్యాల జిల్లా) ప్రభాత వార్త:** బిఆర్ఎస్ కు చెందిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మరోసారి "వార్త" ల్లోకి ఎక్కారు. శనివారం జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంగా తన వెంట వచ్చిన గన్‌మెన్ " గన్ " తో ఆలయం అంతరాలయంలో మాజీ మంత్రి వెంట ప్రవేశించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మాజీ మంత్రి రాక సందర్భంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ తో పాటు స్థానిక నాయకులు కలిసి అంజన్న ఆలయంకు వచ్చి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయితే ఈ సందర్భంగా మల్లారెడ్డి వెంట వచ్చిన ఓ గన్‌మెన్ తుపాకీ తో ఆలయ అంతరాలయంలోకి రావడం పట్ల విమర్శలు ఘాటుగా వస్తున్నాయి. ఆలయంలోకి ఆయుధాలను నిషేధం ఉన్నప్పటికీ అతిక్రమించి వ్యవహరించడం పై భక్తులు భగ్గుమంటున్నారు. అయితే ఈ వ్యవహారంపై అధికారులు నిలువరించకపోవడంపై అక్కడే ఉన్న భక్తులు విస్మయం చెందారు.

**పార్లమెంట్ ఎన్నికల్లో 16 సీట్లు రావాలని అంజన్నను వేడుకున్నా..** రాబోయే లోకసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి రాష్ట్రంలో 16 స్థానాలు విజయం సాధించాలని శ్రీ ఆంజనేయ స్వామి వారిని వేడుకున్నట్లు మాజీ మంత్రి అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ హయంలోనే పలు దేవాలయాలు అభివృద్ధి చెందాయన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 50 రోజుల్లోనే 50 తరికలు మాట్లాడుతున్నారని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధిని 50 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్ళారని ఆయన విమర్శించారు.



## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జడ్జి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని మున్సిఫ్ కోర్టు జడ్జి జిఎస్ఎల్ ప్రియాంక శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగుల వివరాలు, వైద్యుల డ్యూటీ పట్టికను తనిఖీ చేసి, ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జడ్జి ప్రియాంక మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం ఏర్పడేలా వైద్యులు రోగులకు వైద్యం అందించాలని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిపై అపనమ్మకం వీడనాడి ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ఫిబ్రవరి నెలలో వారానికోసారి రాగి లడ్డు

**- స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**- పోతుగల్ అంగన్‌వాడీ కేంద్ర పని తీరును పరిశీలించిన అదనపు కలెక్టర్**





**ముస్తాబాద్, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాల్లో హాజరు శాతం పెంపొందించేందుకు జిల్లాలో ఫిబ్రవరి 2024 మాసంలో ప్రయోగాత్మకంగా రాగి లడ్డూల పంపిణీని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ శ్రీఅనురాగ్ జయంతి తెలిపారు. ఈ నెలలో వారానికి ఒకసారి రాగి లడ్డూలను విద్యార్థులకు పోషణ లోపంతో బాధ పడుతున్న చిన్నారులకు, ఎనిమియాతో బాధ పడుతున్న గర్భిణులు, బాలింతలకు అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ నెలలో వచ్చే ఫీడ్ బ్యాక్‌ను బట్టి మునుముందు కొనసాగించే అంశాన్ని పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

**పోతుగల్ అంగన్‌వాడీ కేంద్ర పని తీరును పరిశీలించిన అదనపు కలెక్టర్...** జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమీ శనివారం ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి కృత్యాధార బోధనను పరిశీలించారు. వారి ప్రగతిని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పోషణ లోపంతో బాధ పడుతున్న పిల్లలకు, అనిమియాతో బాధ పడుతున్న గర్భిణులకు, బాలింతలకు ప్రత్యేకంగా రాగి లడ్డూలు తయారు చేయించి, ఇవ్వడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యాలయం నుంచి అధికారులు హాజరు అవ్వడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పి.లక్ష్మీరాజం, జిల్లా సంక్షేమాధికారికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో సిడిపిఓలు, ఎసిడిపిఓలు, సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పోషన్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 5 నుండి ఈవీఎం, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్

**- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 5 నుండి ఈవీఎం, వివిప్యాట్ల మొదటి స్థాయి తనిఖీ(ఎఫ్ఎల్‌సి) నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఉన్న ఈవీఎం, వివి ప్యాట్స్ భద్రపరచు గదులను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పర్యవేక్షించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్, మానకొండూర్, చొప్పదండిల ఈవీఎంలను, వివి ప్యాట్స్‌లను వేర్ హౌజ్‌లకు మార్చడం జరుగుతుందని అన్నారు. ఈనెల 5 నుంచి ఈవీఎం, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్‌ను కలెక్టరేట్‌లో ఉన్న వేర్ హౌస్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిజెపి పార్టీ ప్రతినిధి బండ రమణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, యువతులను వేధిస్తే కఠిన చర్యలు

**- జిల్లా వ్యాప్తంగా రద్దీ ప్రాంతాల్లో షీ టీమ్ సిబ్బంది మఫ్టీలో నిఘా**

**- వేధింపులకు గురైతే వెంటనే 8712656425, లేదా డయల్ 100కు ఫిర్యాదు చేయాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త :** మహిళలు, విద్యార్థినీలు అన్యాయానికి గురైతే భయపడకుండ పోలీసులను ఆశ్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ భరోసా ఇచ్చారు. జిల్లాలో ఈ ఏడాది షీ టీమ్స్ బృందాల ద్వారా కళాశాలల్లో, పాఠశాలల్లో, విద్యార్థినీ, విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్‌లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను చైతన్యం పర్చడం జరిగిందన్నారు. షీ టీమ్స్ వచ్చిన ఫిర్యాదుల్లో 06 ఎఫ్ఐఆర్‌లు, రెండు పెట్టి కేసులు నమోదు చేశామని తెలిపారు. మహిళలను, విద్యార్థినీలను వేధిస్తున్న పోకిరీలకు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని ఎస్పీ వివరించారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మహిళలపై జరుగు నేరాల విషయంలో చాల అప్రమత్తంగా ఉండాలని, మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుంచి రక్షణ కోసం పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రాంల వినియోగంలో చాల జాగ్రత్తగా ఉండాలని పోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా ఆకతాయిలు మహిళలను,



యువతులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్న నిర్భయంగా పోలీస్‌లను సంప్రదించాలని లేని పక్షంలో షీ టీమ్ నంబర్ 87126 56425 డయల్ 100కు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

**మర్రిపల్లిలో గురుకుల పాఠశాల స్థలాన్ని పరిశీలించిన జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి**

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ మండలం మర్రిపల్లి గ్రామంలో గురుకుల పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సర్వర్ మియా శనివారం పరిశీలించారు. మర్రిపల్లి చర్చిలో మైనారిటీ గురుకుల పాఠశాల వసతి అద్దిష్టన్న ప్రక్రియ గురించి వివరించారు. వేములవాడ తిప్పాపూర్‌లో గల మసీదు ప్రజలతో మాట్లాడి గురుకుల పాఠశాలలో అడ్మిషన్ల ప్రక్రియ పెంచేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రిన్సిపాల్ రాజేష్, ఉపాధ్యాయులు పూర్ణ చందర్, ఉస్మాన్ షా ఖాన్ పాల్గొన్నారు.

